AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక





ఆడపిల్ల పుట్టిందని అమ్మను ఇంట్లో నుంచి గెంటేశారు.. ఆరోజే డిసైడయ్యా!



జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ


సంపుటి : 03 సంచిక : 145 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 04-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## చంద్రబాబు ప్రభుత్వం వారిని వేధింపులకు గురిచేస్తోంది



- ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ పరీక్ష పాసై, ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేసుకున్న యువ వైద్యులకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం వారిని వేధింపులకు గురిచేస్తోందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

కుప్పంను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

ఆరోగ్య ఆంధ్రకు తొలి అడుగు

కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

కుప్పం అభివృద్ధికి బ్రహ్మాండమైన ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడి

తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు.

విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు.

కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు.

### ఇక్కడున్నది 2014 నాటి చంద్రబాబు కాదు...

# 1995 నాటి సీబీఎన్

**రౌడీయిజం, అఘాయిత్యాలు చేస్తే ఇకపై సహించబోం**

**రూ.1,292 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం**

కుప్పం : తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' మిగతా 2లో



## విశాఖ అనగానే సుందరమైన ప్రకృతి, రమణీయత ప్రాంతాలు



- రుషికొండను బీచ్‌ను ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సందర్శించారు.
- ఈ క్రమంలో బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణ తర్వాత పరిస్థితులను పరిశీలించారు.

రుషికొండను బీచ్‌ను ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సందర్శించారు. మిగతా 2లో

## 'అందుకు ఇజ్రాయెల్ ఓకే'

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇజ్రాయెల్-గాజా యుద్ధంపై ఆసక్తిరక ప్రకటన చేశారు.



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిగతా 2లో

## అన్నార్తులపై మళ్లీ ఇజ్రాయెల్ దాడులు... గాజాలో 74 మంది దుర్మరణం

ఆహార కేంద్రాలపై కాల్పుల్లో 23 మంది

వైమానిక దాడుల్లో మరో 30 మంది



దెయిర్ అల్ బలాహ్: గాజాలో మిగతా 2లో

## చైనా అధ్యక్షుడిగా వాంగ్ యాంగ్?

ముగిసిన జీ జిన్ పింగ్ శకం

రెండు వారాలపాటు జీ అదృశ్యం.

నాయకత్వ మార్పుకు సంకేతాలు

ప్రస్తుతం పాలనా పగ్గాలు జాంగ్ యూక్సియా చేతిలో!



గత మే 21-జూన్ 5 తేదీల మధ్య సుమారు 15 రోజులపాటు చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్ (72) జనానికి కనిపించలేదు. దీంతో ఎన్నో ప్రశ్నలు, సందేహాలు. మరి పాలనా మిగతా 2లో

## ఆ పరిధిలు వద్దు.. ఎంఈటీలకు హైడ్రా కమిషనర్ ఆదేశాలు



- వర్షాకాలం పని చేసే మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్(ఎంఈటీ)లు 24/7 మాదిరి పని చేయడమే కాకుండా అను నిత్యం అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ సూచించారు.
- వాతావరణ హెచ్చరికలను క్షుణ్ణంగా పరిశీలించి.. వర్షానికి ముందే సన్నద్ధమవ్వాలన్నారు.

వర్షాకాలం పని చేసే మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్(ఎంఈటీ)లు 24/7 మాదిరి మిగతా 2లో

పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతీ ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని.. ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

విద్యాశాఖపై ఐసీసీసీలో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు.

విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు.

ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు.

ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

### టెన్త్ పాసైన ప్రతీ స్టూడెంట్

# ఇంటర్ చదవాల్సిందే

**సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి**

**విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైంది**

**విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉంది**

**నెల రోజులు అక్కడ పని చేయండి.**



పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతీ ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని.. ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యాశాఖపై ఐసీసీసీలో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. మిగతా 2లో

### చంద్రబాబును కాపాడాలి..

## కేసీఆర్ ను తిట్టాలి



- కేసీఆర్ ను తిట్టడమే రేవంత్ లక్ష్యమన్న గంగుల
- బనకచర్లపై పాత పాటే పాడారని ఎద్దేవా
- కేసీఆర్ గోదావరి జలాలు వాడుకోమని చెప్పడం బనకచర్లకు అనుమతి ఇచ్చినట్టు ఎలా అవుతుందని ప్రశ్న

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీపీ) ఒక ప్రహసనమని, అందులో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ నేతలు మిగతా 2లో

### కరేడు భూముల జోలికొస్తే

# చూస్తూ ఊరుకోం

**మూడు పంటలు పండే భూములను లాక్కోవద్దు**

'ఆ భూముల జోలికొస్తే ఊరుకోం'.. వైఎస్ షర్మిల స్ట్రాంగ్ వార్నింగ్

నెల్లూరు జిల్లా కరేడు రైతుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు

ఇండోసోల్ సోలార్ ప్లాంట్ కోసం భూసేకరణపై పీసీసీ చీఫ్ షర్మిల ఆగ్రహం

గ్రామ సభలు లేకుండా నోటిఫికేషన్ ఇవ్వడం నియంతృత్వ పోకడ అని విమర్శ

భూసేకరణ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని షర్మిల హెచ్చరిక




ఏపీలోని కూటమి ప్రభుత్వం పై ఏపీ పీసీసీ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు.

## మాది.. భక్తులు మెచ్చిన ప్రభుత్వం.. ఓర్వలేక ప్రతిపక్షాల విమర్శలు



రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా ద్రావిడ తరహా డీఎంకే ప్రభుత్వ పాలన చూసి ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు మెచ్చుకుంటున్నారని, గతంలో లేని విధంగా మూడువేలకు పైగా సుప్రసిద్ధ ఆలయాలకు మహాకుంభాభిషేకాలను జరిపించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు.

చెన్నై: రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా ద్రావిడ తరహా డీఎంకే ప్రభుత్వ పాలన చూసి ఆధ్యాత్మికవేత్తలు, మిగతా 2లో

## ఉనికి కోసం హరీశ్ రావు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు

**కేటీఆర్, హరీశ్ రావు మధ్య గ్యాప్**

బీఆర్ఎస్ లో అంతర్గత పోరు ఉందన్న పయ్యావుల

అనవసర వివాదాలు సృష్టించవద్దని హితవు

ఉనికి కోసమే బనకచర్ల అంశాన్ని బీఆర్ఎస్ తెరపైకి తీసుకువచ్చిందని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.



ఉనికి కోసమే బనకచర్ల అంశాన్ని బీఆర్ఎస్ తెరపైకి తీసుకువచ్చిందని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. మిగతా 2లో

# ‘అందుకు ఇజ్రాయెల్ ఓకే’

తాజాగా ఇజ్రాయెల్–గాజా యుద్ధంపై ఆసక్తిరక ప్రకటన చేశారు. ఇరాన్ మద్దతు కలిగిన హమాస్ ఉగ్రవాదులు.. గాజాలో ఇజ్రాయెల్‌తో 60 రోజుల కాల్పుల విరమణకు తుది ప్రతిపాదనకు అంగీకరించాలని కోరారు. దీనికి సంబంధించిన పత్రాలను ఖతార్– ఈజిప్ట్‌కు మధ్యవర్తిత్వం వహించే అధికారులు అందిస్తారని తెలిపారు.ట్రంప్ తన సోషల్ మీడియా పోస్ట్‌లో తమ ప్రతినిధులు గాజా విషయమై ఇజ్రాయెల్ అధికారులతో సుదీర్ఘమైన సమావేశాన్ని నిర్వహించారని తెలిపారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తదితరులు ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సీనియర్ సలహాదారు రాన్ డెర్మెర్‌తో సమావేశమయ్యారని సమాచారం.

## అన్నార్తులపై మళ్లీ ఇజ్రాయెల్ దాడులు... గాజాలో 74 మంది దుర్మరణం

అన్నార్తులపై ఇజ్రాయెల్ పాశవిక దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆహార కేంద్రాలపై ఇజ్రాయెల్ సైనికుల కాల్పులు, వైమానిక దాడుల్లో ఏకంగా 74 మంది మృతి చెందారు. అనేక మంది గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. సముద్రతీర అల్–బకా కేఫ్‌పై సోమవారం జరిగిన వైమానిక దాడుల్లో 30 మంది మరణించారు. జీహెచ్‌ఎఫ్ ఆహార కేంద్రంపై జరిపిన కాల్పుల్లో 23 మంది మరణించారు. గాజాలో జరిగిన మరో రెండు దాడుల్లో 15 మంది మరణించారని షిఫా ఆసుపత్రి తెలిపింది.

## చైనా అధ్యక్షుడిగా వాంగ్ యాంగ్?

పగ్గాలు వాస్తవంగా ఎవరి చేతిలో ఉన్నట్టు? ఈ పరిణామం చైనా కమ్యూనిస్టు పార్టీలో నాయకత్వ మార్పుకు సంకేతమా? అంటే... డ్రాగన్ ముఖచిత్రం అలాగే దర్శనమిస్తోంది. ఈ నెల 6, 7 తేదీల్లో బ్రెజిల్ దేశంలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకూ జిన్ పింగ్ హాజరుకాబోవడం లేదు. తాను గద్దెనెక్కాక బ్రిక్స్ శిఖరాగ్రానికి జీ హాజరుకాకపోవడం ఇదే తొలిసారి! ఆయన బదులు చైనా ప్రధాన మంత్రి లీ కియాంగ్ బ్రిక్స్ సదస్సుకు వెళ్లనున్నారు.సమస్య బ్రిక్స్ గురించి కాదు. అసలు చైనాలో ఏం జరుగుతోంది? జిన్ పింగ్ కేవలం దేశాధ్యక్షుడే కాదు... చైనీస్ కమ్యూనిస్టు పార్టీ (సీసీపీ) ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎంసీ) ఛైర్మన్ కూడా. సీఎంసీ తొలి వైస్ ఛైర్మన్ అయిన జనరల్ జాంగ్ యూక్సియా (జహంగ్ యూషా) చేతిలో ప్రస్తుతం దేశ పాలనా పగ్గాలు ఉన్నట్టు సమాచారం.

### ఆ పరిధిలు వద్దు.. ఎంఈటీలకు హైడ్రా కమిషనర్ ఆదేశాలు

పని చేయడమే కాకుండా అను నిత్యం అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ సూచించారు.వాతావరణ హెచ్చరికలను క్షుణ్ణంగా పరిశీలించి.. వర్షానికి ముందే సన్నద్ధమవ్వాలన్నారు. జులై 1వ తేదీ నుంచి రంగంలోకి దిగిన మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌ల కాంట్రాక్టర్లతో పాటు.. హైడ్రా మార్షల్స్, డీఆర్‌ఎఫ్ మేనేజర్లు, సూపర్‌వైజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ మాట్లాడారు. వర్షం పడితే తలెత్తే సమస్యలపై పూర్తి అవగాహనతో ఉండాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తుతుందో.. అందుకు పరిష్కారం ఏంటో కూడా తెలియాలన్నారు. వర్షం పడినప్పుడు అప్రమత్తంగా ఉండి.. రహదారులను, నివాసాలను వరద ముంచెత్తకుండా జాగ్రత్త పడాలన్నారు.

## చంద్రబాబును కాపాడాలి.. కేసీఆర్ ను తిట్టాలి

విమర్శించారు. కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నిందించడం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కాపాడటమే రేవంత్ పని అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బనకచర్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం యుద్ధం ప్రకటిస్తుందని ఆశిస్తే, అందుకు భిన్నంగా పాత పాటనే పాడారని గంగుల ఎద్దేవా చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేరుతో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు వాస్తవాలను బయటపెట్టి, ప్రభుత్వాన్ని నిద్రలేపారని అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం లేఖ రాయడంతోనే సరిపెట్టారని, సమస్య తీవ్రతను కేంద్రానికి వివరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. “ప్రభుత్వం వద్ద సరైన సమాచారం లేదు. ఎంతసేపూ రోజా రొయ్యల పులుసు గురించి మాట్లాడటం తప్ప రేవంత్, ఉత్తమ్‌లకు విషయంపై పట్టు లేదు” అని గంగుల వ్యాఖ్యానించారు. కేసీఆర్ గోదావరి జలాలు వాడుకోమని చెప్పడం బనకచర్లకు అనుమతి ఇచ్చినట్టు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు.బనకచర్ల అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం వెంటనే అసెంబ్లీని సమావేశపరచాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, “వచ్చే సోమవారమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలి. మా తరఫున హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు.

### మాది.. భక్తులు మెచ్చిన ప్రభుత్వం.. ఓర్వలేక ప్రతిపక్షాల విమర్శలు

భక్తులు మెచ్చుకుంటున్నారని, గతంలో లేని విధంగా మూడువేలకు పైగా సుప్రసిద్ధ ఆలయాలకు మహాకుంభాభిషేకాలను జరిపించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. భక్తిపేరుతో కపటనాటకాలాడేవారు, ఆధ్యాత్మిక భావాలను కాపాడేది తామేనంటూ గొప్పలు చెప్పుకుంటున్న మతతత్త్వవాదులు డీఎంకే ప్రభుత్వాన్ని మెచ్చుకుంటున్న భక్తులను చూసి ఓర్వలేక పసలేని విమర్శలు చేస్తున్నారని, అలాంటివారి విమర్శలను పట్టించుకోనన్నారు.స్థానిక రాజా అన్నామలైపురం కపాలీశ్వర కల్యాణమండపంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో 32 జంటలకు బుధవారం సామూహిక వివాహం జరిగింది. ఈ వేడుకలకు సీఎం స్టాలిన్ ముఖ్య అతిథిగా హాజరైన నూతన వధూవరులకు సారె సామగ్రి అందజేసి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లలో తాను దేవాదాయ శాఖ నిర్వహించిన కార్యక్రమాల్లోనే అత్యధికంగా పాల్గొన్నానని, సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన కార్యక్రమాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలే ఎక్కువన్నారు.

## కూటమి పాలనలో భ్రష్టుపట్టిన వైద్య రంగం

శ్రీకాకుళం జిల్లా: ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ పరీక్ష పాసై, ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేసుకున్న యువ వైద్యులకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం వారిని వేధింపులకు గురిచేస్తోందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాసలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైద్య విద్యను పూర్తి చేసి.. నిబంధనలు ప్రకారం ఇంటర్న్‌షిప్ కూడా కంప్లీట్ చేసి.. దాదాపు ఏడాది కావస్తున్నా వైద్యులుగా సేవలందించేందుకు సిద్ధంగా ఉన్న వారికి పీఆర్ చేయకపోవడాన్ని సీదిరి అప్పలరాజు తప్పు పట్టారు.రాష్ట్రంలో తగినన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలు లేకపోవడం.. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో వైద్య విద్య ఖరీదు కావడం వల్లే చాలా మంది విదేశాల్లో మెడిసిన్ విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. అనంతరం ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ పరీక్ష కూడా క్లియర్ చేసి... ఆ తర్వాత ఏడాది ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్నా వారికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేయకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు.

## రుషికొండ బీచ్‌ను సందర్శించిన మంత్రి

ఈ క్రమంలో బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణ తర్వాత పరిస్థితులను పరిశీలించారు.అనంతరం పర్యాటక సందడి పెరగడానికి అవసరమైన చర్యలపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. విశాఖ అనగానే సుందరమైన ప్రకృతి, రమణీయత ప్రాంతాలు కళ్లముందు కదలాడుతాయని అన్నారు. బ్లూ ఫాగ్ బీచ్ సర్టిఫికేషన్ అంటే ఎన్నో పారామీటర్స్ చూసి అందించే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు అన్నారు. బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ ఉన్న బీచ్‌లను విదేశీ పర్యాటకులు సైతం ఎక్కువగా సందర్శించే వీలుందన్నారు.

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ ఈ రోజు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిశారు. సుమారు 140 రోజుల పాటు జైలు జీవితం గడిపి బుధవారం విడుదలైన ఆయన, మరుసటి రోజే జగన్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.తన సతీమణి పంకజశ్రీతో కలిసి జగన్ నివాసానికి వెళ్లిన వంశీ, కష్టకాలంలో తనకు, తన కుటుంబానికి అండగా నిలిచినందుకు అధినేతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్.. వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. జైలులో ఉన్న సమయంలో వంశీ అనారోగ్యానికి గురైనట్లు సమాచారం.కాగా, కూటమి ప్రభుత్వం తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసీపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే వంశీపై మొత్తం 11 కేసులు నమోదు చేసి వేధించారని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు.

### ఆడపిల్ల పుట్టిందని అమ్మను ఇంట్లో నుంచి గెంటేశారు.. ఆరోజే డిసైడయ్యా!

బుల్లితెర, వెండితెర, రాజకీయం.. అన్నిచోట్లా తనదైన మార్క్ చూపించారు స్మృతి ఇరానీ . సాధారణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన స్మృతి చిన్న వయసులోనే జీవితాన్ని చదివేశారు. కష్టాలు, తిరస్కరణలు తనను రాటు దేల్చాయి. అందుకే నటిగా మొదలైన తన ప్రయాణం కేంద్రమంత్రిని చేసింది. స్మృతి ఇరానీ మొదట యాడ్స్‌లో.. తర్వాత సీరియల్స్‌లో నటించారు. నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి సీరియల్స్ కూడా నిర్మించారు. నా జీవితం అగ్నిపథ్ సినిమావంటిదిజై బోలో తెలంగాణ సహా పలు చిత్రాల్లో యాక్ట్ చేశారు. రాజకీయాల్లోనూ చురుకుగా ఉంటూ బీజేపీలో కేలక నేతగా ఎదిగారు. ఎంపీగా గెలిచి కేంద్రమంత్రిగానూ సేవలందించారు.

# టెన్త్ పాసైన ప్రతీ స్టూడెంట్ ఇంటర్ చదవాల్సిందే



ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు.ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు.ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను సీఎం రేవంత్ పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.విద్య, వైద్యానికి మా ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్య ఇస్తోందని సర్కార్ ఆసుపత్రులపై పేదలకున్న అభిప్రాయం మారేందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.సామాజికి బాధ్యతగా ఏడాదిలో ఒక్క నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేయాలని ఈ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ డాక్టర్లకు సీఎం పిలుపునిచ్చారు. మీకు ఇష్టం వచ్చిన ఆసుపత్రిని ఎంచుకుని నెలరోజుల పాటు పని చేయాలని నిమ్స్, ఉస్మానియాలో పని చేస్తే చాలా అనుభవం వస్తుందని చెప్పారు. నిమ్స్ లో అదనపు బ్లాక్, ఎల్ బీ నగర్, సనత్ నగర్ లో ఆసుపత్రులు నిర్మిస్తున్నామని త్వరలో అందుబాటులోకి 25 ఆసుపత్రులు రాబోతున్నాయన్నారు. ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంజారాహిల్స్ లో ఏఐజీ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాబోయే వందేళ్లలో తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందాలనే దానిపై తెలంగాణ రైజింగ్ – 2024 అనే విజన్ డాక్యుమెంట్ ను తయారు చేస్తోందని ఇందులో హెల్త్ టూరిజంకు ప్రాధాన్యత ఉండబోతున్నదని చెప్పారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా ఉండేలా హెల్త్ డిపార్ట్ మెంట్ ను, హెల్త్ టూరిజంను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం చెప్పారు. అందులో భాగంగానే క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడును తెలంగాణ స్టేట్ క్యాన్సర్ అడ్వైజర్ గా నియమించుకున్నామన్నారు. మహిళలే ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారని అందువల్ల వ్యాధి బారిన పడిన తర్వాత ఖర్చు చేసే కంటే వ్యాధి బారిన పడకముందే తీసుకోవాల్సిన చర్యలపై రీసెర్చ్ అవసరం అన్నారు. ప్రస్తుత రోజుల్లో వైద్య ఖర్చులు భారంగా మారాయని అందుకే మేము అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్య ఖర్చులను రూ. 10 లక్షలకు పెంచామన్నారు. ఈ 18 నెలల కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1400 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులందరికీ హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశంతో ఉన్నదని సీఎం చెప్పారు. వీరికి వ్యక్తిగతంగా యూనిక్ ఐడీతో గుర్తింపు కార్డు ఇచ్చి వారి హెల్త్ ప్రొఫైల్ కార్డు రూపొందిస్తామని ఈ కార్డులో వారి కుటుంబ సభ్యులందరి హెల్త్ ప్రొఫైల్ నిక్షిప్తం చేస్తామన్నారు. గతంలో ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ ఉండేది. అది పోయి స్పెషలిస్టు వ్యవస్థ వచ్చింది. దీంతో రోగులకు వైద్యులకు మధ్య కేవలం లావాదేవీల వ్యవస్థగా మారిందన్నారు. దీన్ని బ్రేక్ చేయాల్సి హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సీఐఐ గణాంకాల ప్రకారం సంవత్సరంలో 2 లక్షల 20 వేల మంది విదేశాల నుంచి రోగులు వచ్చి హైదరాబాద్ లో వైద్యం చేయించుకుంటున్నారు. ఇంకా రావాలని రోగులు ఆసక్తి చూపుతున్నా మధ్య ప్రాచ్య దేశాల నుంచి హైదరాబాద్ కు నేరుగా ఫ్లైట్ కనెక్టివిటి లేకపోవడం ఇబ్బందిగా మారిందన్నారు. ఈ పరిస్థితిపై కేంద్రంతో తాను మాట్లాడి భవిష్యత్ లో కనెక్టివిటీ పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. జనని మిత్ర యాప్ పేదరోగులకు ఎంతో ఉపయోగపడుతున్నదని చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా మన నగరం గొప్పతనం చాటిచెప్పామన్నారు.

# కుప్పంను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు.కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. “అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు,” అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు.స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మహిళల కోసం ‘దీపం 2.0’ పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన ‘దీపం’ పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు ‘దీపం 2.0’ ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.తోక జాడిస్తే కట్ చేస్తామని రౌడీలకు సీఎం చంద్రబాబుస్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన గతంలో ఆ ప్రాంతంలో జరిగిన ఘటనలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.ఎవరైనా సరే రౌడీయిజం చేస్తే అదే వారికి ఆఖరి రోజు అవుతుందని, ఆటలు సాగవ్ అని హెచ్చరించారు. నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. శవ, హత్యా రాజకీయాలు తాను చేయనని స్పష్టం చేశారు. కానీ రాక్షసులపై మాత్రం యుద్ధం చేయాలని చెప్పారు.గత ఐదేళ్లలో రాష్ట్రం విధ్వంసానికి గురైందన్నారు. బీసీల నియోజకవర్గం కుప్పం అని, త్వరలో ఈ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. అలాగే కుప్పం హొసూర్ కు సమాంతరంగా మరో రోడ్డును నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.ఆరోగ్య ఆంధ్ర కల సాకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుంచే తొలి అడుగు వేశారు.రాష్ట్రప్రభుత్వం, టాటా సంస్థ సహకారంతో కుప్పం ప్రాంతీయ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డిజిటల్ నెర్వ్ కేంద్రాన్ని(డీఐఎన్‌సీ) సీఎం ప్రారంభించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు రెండో రోజు పర్యటన కొనసాగుతోంది.డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆసుపత్రి–13 పీహెచ్‌సీలు, 92 విలేజ్ హెల్త్ సెంటర్లు అనుసంధానం చేశారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా ఈ కేంద్రం సేవలందించనుంది. దీని ద్వారా వర్చువల్ విధానంలో రోగికి వైద్య నిపుణుల్ని అందుబాటులోకి తీసుకొచ్చి చికిత్స అందించే వెసులుబాటు కలుగుతుంది. ప్రజారోగ్యానికి సంబంధించి అన్ని వివరాలు ఒక్క చోట చేర్చేలా డిజి నెర్వ్ ఏర్పాటు చేశారు.“కొందరు రాజకీయాలను నేరమయం చేస్తున్నారు. హత్యలు చేసి, శవ రాజకీయాలు చేస్తూ ఆ నిందలను నాపై మోపే ప్రయత్నం చేస్తున్నారు. బాబాయిని చంపి నాపై నెపం వేశారు. వారి కార్యకర్తనే కారు కింద తొక్కించి, ఆ మరణానికి ప్రభుత్వమే కారణమని ఆరోపిస్తున్నారు. కోడికత్తి, గులకరాయి లాంటి డ్రామాలు గతంలో చూశాం. ఇలాంటి వాటిని ఇక ఉపేక్షించేది లేదు. నాకు తెలిసింది ప్రజాహిత రాజకీయాలే తప్ప, హత్యా రాజకీయాలు కావు” అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. తప్పు చేసే వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు.రెండు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం, తుంసీ ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన తనదైన శైలిలో రాజకీయ ప్రత్యర్థులపై విరుచుకుపడ్డారు. “ఇప్పుడున్నది 2014 నాటి చంద్రబాబు కాదు, 1995 నాటి సీబీఎన్. రౌడీయిజం చేస్తే కఠినంగా వ్యవహరిస్తా. రాక్షసులపై యుద్ధం చేస్తూనే, అభివృద్ధి, సంక్షేమం కోసం యజ్ఞం చేస్తున్నా. ఆ యజ్ఞ ఫలాలను ప్రజలకు అందిస్తాను” అని స్పష్టం చేశారు.కుప్పం పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు రూ.1292.74 కోట్ల విలువైన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. దీంతో పాటు, నియోజకవర్గంలో రూ.1271.65 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది.

# కరేడు భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

కరేడు రైతులది బతుకు పోరాటం. ఊరిని చంపి పరిశ్రమ పెడతాం అంటే చూస్తూ ఊరుకునేది లేదని వైఎస్ షర్మిల తేల్చి చెప్పారు.కరేడు భూములు జోలికొస్తే రైతుల పక్షాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సోలార్ ప్లాంట్‌కి వ్యతిరేకంగా నెల్లూరు జిల్లా కరేడు గ్రామ రైతులు చేస్తున్న ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది. పచ్చటి పొలాల్లో ప్రజా అభిప్రాయం సేకరించకుండా భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం అన్నారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్ కంపెనీకి 8458 ఎకరాలు దారాదత్తం చేస్తామనడం పై వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం శిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం భూ సేకరణకు కనీసం గ్రామ సభలు పెట్టలేదు. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమ వద్దనే రైతుల గోడు వినలేదు. ఇండోసోల్ కంపెనీకి అదనంగా భూములు కేటాయించి, ఊరినే ఖాళీ చేయించాలని చూస్తున్నారు. శాంతియుత ఉద్యమం చేసే కరేడు గ్రామ ప్రజలను నిర్బంధించడాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండించారు. వెంటనే భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయండి. సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై కరేడు గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోండి. గ్రామ సభలు నిర్వహించండి. రైతుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించండి. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు.. అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.నెల్లూరు జిల్లా కరేడులో ఇండోసోల్ కంపెనీ సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పచ్చని పొలాలను నాశనం చేసి పరిశ్రమలు పెట్టాలనుకోవడం దారుణమని, కరేడు రైతుల భూముల జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ కంపెనీకి అనుమతులు ఇస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా ఊరినే ఖాళీ చేయించేలా భూములు కేటాయించాలని చూడటం అన్యాయమని పేర్కొన్నారు. ఈ మేరకు కరేడు రైతులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.“కరేడు రైతులది బతుకు పోరాటం. ఊరిని చంపి పరిశ్రమ పెడతాం అంటే చూస్తూ ఊరుకునేది లేదు. కరేడు భూములు జోలికొస్తే రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. పచ్చటి పొలాల్లో ప్రజా అభిప్రాయం సేకరించకుండా భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్ కంపెనీకి 8,458 ఎకరాలు దారాదత్తం చేస్తామనడం ద్రోహం. గత వైసీపీ ప్రభుత్వం షిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం భూ సేకరణకు కనీసం గ్రామ సభలు పెట్టలేదు. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమ వద్దంటున్న రైతుల గోడు వినలేదు. ఇండోసోల్ కంపెనీకి అదనంగా భూములు కేటాయించి, ఊరినే ఖాళీ చేయించాలని చూస్తున్నారు. శాంతియుత ఉద్యమం చేసే కరేడు గ్రామ ప్రజలను నిర్బంధించడాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. వెంటనే భూసేకరణకు ఇచ్చిన నోటిఫిషన్ ను రద్దు చేయండి. సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై కరేడు గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోండి. గ్రామ సభలు నిర్వహించండి. రైతుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించండి. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు... అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు” అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.దిగిన మోడీకి ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామా ఘన స్వాగతం పలికారు. అనంతరం గార్డ్ హాఫ్ హానర్ ఇచ్చిన విషయం తెలిసిందే.

# ఉనికి కోసం హరీశ్ రావు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు

కేటీఆర్, హరీశ్ రావు మధ్య రాజకీయ అస్తిత్వ పోరు నడుస్తోందని గులాబీ పార్టీలో నెలకొన్న అంత్రగత వివాదంతో ఆ పార్టీ నేత హరీశ్ రావు తన ఉనికిని కాపాడుకునేందుకు ఈ ప్రాజెక్టును రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇవాళ ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. గతంలో తిరుపతికి వచ్చినప్పుడు రాయలసీమకు గోదావరి నీళ్లు ఇస్తామని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. హరీశ్ రావు ట్రాప్ లో పడి మిగతా వాళ్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ అంశంపై ఎక్కడా మాట్లాడటం లేదని ఇదంతా ఓ డ్రామా అని కొట్టిపారేశారు. బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకుఎలాంటి నష్టం ఉండదని సముద్రంలో కలిసే నీళ్లను వాడుకుంటే తెలంగాణకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని బీఆర్ఎస్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే తెరపైకి తెచ్చిందని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ లో నెలకొన్న అంతర్గత పోరులో భాగంగానే కొందరు నేతలు తమ ఉనికిని కాపాడుకోవడానికి ఈ వివాదాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేస్తున్న విమర్శల వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని పయ్యావుల అన్నారు. “బీఆర్ఎస్ లో అంతర్గత సమస్యలు నడుస్తున్నాయి. అందులో భాగంగానే హరీశ్ రావు తన ఉనికిని చాటుకోవడానికి బనకచర్ల అంశాన్ని వాడుకుంటున్నారు. ఇది పూర్తిగా ఆయన సృష్టిస్తున్న రాజకీయ డ్రామా. మిగతా నేతలు కూడా ఆయన ట్రాప్‌లో పడి మాట్లాడుతున్నారు” అని పయ్యావుల వివరించారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్కడా స్పందించకపోవడాన్ని ఆయన ప్రస్తావిస్తూ, ఇది వారి అంతర్గత గొడవేనని స్పష్టం చేశారు.బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి నష్టమూ వాటిల్లదని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు. “కిందకు వృథాగా పోయే నీటిని మాత్రమే వాడుకుంటున్నాం. దీనివల్ల ఎగువ రాష్ట్రాలకు ఏమాత్రం ఇబ్బంది ఉండదు. ఈ విషయం తెలిసి కూడా కేవలం రాజకీయ ఉద్దేశాలతోనే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు” అని ఆయన అన్నారు.గతంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను కూడా పయ్యావుల ఈ సందర్భంగా గుర్తుచేశారు. “రాయలసీమకు గోదావరి జలాలు రావాలని గతంలో కేసీఆర్ స్వయంగా చెప్పలేదా?” అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇప్పుడు ఆయన పార్టీ నేతలే అందుకు విరుద్ధంగా మాట్లాడటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పయ్యావుల విమర్శించారు. అనవసర వివాదాలు సృష్టించి రెండు రాష్ట్రాల మధ్య అపోహలు పెంచవద్దని ఆయన హితవు పలికారు. గ్రామశాఖ అధ్యక్షుడి నుంచి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.ఈనెల 4న ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే పర్యటన నేపథ్యంలో ఆయన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డిలతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించి మీడియాతో మాట్లాడారు.గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా సమావేశం కావడం దేశంలోనే ఇది మొదటిసారి అని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ రాష్ట్రం అనంతరం దేశవ్యాప్తంగా ఈ తరహా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న సభ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వివరించారు. నాలుగో తేదీన సాయంత్రం మూడు గంటలకల్లా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఒకరికి మరొకరు సమాచారం చేర వేసుకొని సమన్వయంతో సభకు విచ్చేసి విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.గ్రామ శాఖ అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు మాట్లాడే కార్యక్రమానికి మొదటి అవకాశం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినందుకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ద్వారా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో నేరుగా కలిసి మాట్లాడే అవకాశం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఈ నెల 4న రాష్ట్రంలో పర్యటించనున్నారు.

అఖండ భూమి

శుక్రవారం 04-07-2025

# వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకే ఆధునిక యంత్రాలు

### డ్రోన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 3 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది ఎమ్మెల్యే జ్యోతులను నెహ్రూ అన్నారు.జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ లో గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర సిహెచ్ సి రైతు గ్రూపుకు డ్రోన్ అందించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలో పురుగు మందులు మరియు సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందనివాటితో అన్నదాతలు ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందని ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందని అందులో భాగంగా ఈరోజు సూరంపాలెం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర సిహెచ్ సి రైతు గ్రూపు అందించామని అన్నదాతలను



ప్రోత్సహించడానికి రాష్ట్రానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ఈ డ్రోన్లు అందిస్తున్నామని రూ.8 లక్షల రాయితీతో : ఒక్కో యూనిట్ ధర రూ.9.80 లక్షలు. ఇందులో రైతుల వాటా రూ.1.96 లక్షలు. మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు



చెల్లించేలా చర్యలు తీసుకుంది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. పోతుల మోహనరావు, కుంచే రాజా, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, ఏడిఏ జి శ్రీనివాస్, బొల్లంరెడ్డి రామకృష్ణ, గండేపల్లి మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్, త వటం వీరభద్రరావు, ఐఓబి బ్యాంక్ మేనేజర్, సూరంపాలెం విహెచ్ఎ సాయికిరణ్, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# గబ్బంగి పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు





### ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నాయకులు

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 3 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అధ్యర్యంలో గబ్బంగి పంచాయతీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.ఇందులో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే తల్లికి వందనం ఉచిత,దీపం పథకం,అన్నక్యా%శీ%టీన్లు,మెగా డిఎస్సి,ఎస్సి వర్గీకరణ,బీసీ సంక్షేమ%శీ%, గుంటలులేని రోడ్లు,సబ్సిడీ విద్యుత్, సురక్షిత ఆంధ్రప్రదేశ్, మహిళ సంక్షేమం, పోలవరం నిర్మాణం, రాజధాని అభివృద్ధి ఏర్పాటు వంటి ఏన్నో విజయాలు సాదించమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజానీకానికి తెలియజేయాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు బోరుణ వర్షం కురుస్తున్న అధినేత ఇచ్చిన పిలుపుమేరకు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నడంతో ప్రజలు కూడా అదే రీతిలో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి మత్యరాస మణికుమారి, మాజీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్ , సీనియర్ నాయకుడు శోభ శ్రీను,యువనాయకులు తామర మూర్తిబాబు, తామర ప్రసాద్,చిట్టిబాబు ,తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై చిప్‌తో కొత్త పాస్‌పోర్టులు.. ఏమిటీ ఈ-పాస్‌పోర్ట్? ఎలా పనిచేస్తుంది?

### దేశవ్యాప్తంగా పాస్‌పోర్ట్ సేవా 2.0 సేవలు ప్రారంభం
### అందుబాటులోకి రానున్న చిప్‌తో కూడిన ఈ-పాస్‌పోర్టులు
### విదేశీ ప్రయాణాలు మరింత సురక్షితం, వేగవంతం
### కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ అధికారిక ప్రకటన
### బయోమెట్రిక్ వివరాలతో మోసాలకు అడ్డుకట్ట
### విమానాశ్రయాల్లో వేగంగా ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** దేశంలో పాస్‌పోర్ట్ సేవల వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు పైలట్ ప్రాజెక్టుగా కొద్ది నగరాలకే పరిమితమైన 'ఈ-పాస్‌పోర్ట్' సేవలను దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. 'పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ (పీఎస్‌పీ) 2.0' కింద ఈ అత్యాధునిక సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ గత వారం అధికారికంగా వెల్లడించారు. 13వ పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

**అత్యాధునిక టెక్నాలజీతో పౌర సేవలు...**

ఈ సందర్భంగా మంత్రి జైశంకర్ మాట్లాడుతూ... "ప్రభుత్వం పౌర కేంద్రీకృత సేవలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఉంది. ఇందులో భాగంగానే అత్యంత అధునాతన టెక్నాలజీతో కూడిన పీఎస్‌పీ 2.0ను దేశవ్యాప్తంగా ప్రారంభించామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను" అని తెలిపారు. 'సేవ, సుశాసన్, గరీబ్ కల్యాణ్' స్ఫూర్తితో పాస్‌పోర్ట్ అధికారులు అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ కొత్త విధానం ప్రయాణికులకు పూర్తిస్థాయి డిజిటల్ ఇండియా అనుభూతిని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

**ఏమిటీ ఈ-పాస్‌పోర్ట్? ఎలా పనిచేస్తుంది?**

ఈ-పాస్‌పోర్ట్ అంటే ఎలక్ట్రానిక్ పాస్‌పోర్ట్. ఇది సాధారణ పాస్‌పోర్ట్ పుస్తకంతో పాటు ఒక ఎలక్ట్రానిక్ చిప్‌ను కూడా కలిగి ఉంటుంది. ఈ చిప్‌లో పాస్‌పోర్ట్ హోల్డర్ వ్యక్తిగత వివరాలతో పాటు వారి బయోమెట్రిక్ సమాచారం (ఫొటో, వేలిముద్రలు) నిక్షిప్తం చేసి ఉంటాయి. పాస్‌పోర్ట్ ముందు కవర్‌లో రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) చిప్, ఒక యాంటెన్నా పొందుపరిచి ఉంటాయి. సాధారణ పాస్‌పోర్ట్‌కు దీనికి తేడాను గుర్తించేందుకు ముందు కవర్‌పై ఒక చిన్న బంగారు రంగు చిహ్నం ముద్రించి ఉంటుంది.

**దరఖాస్తు ప్రక్రియ ఇలా..**

ఈ-పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునే విధానంలో పెద్దగా మార్పులు లేవు. ఆశావహులు అధికారిక పాస్‌పోర్ట్ సేవా ప్లాట్‌ఫామ్‌ను సందర్శించాలి.

కొత్త వినియోగదారులు అకౌంట్ క్రియేట్ చేసుకోవాలి. ఇప్పటికే అకౌంట్ ఉన్నవారు నేరుగా లాగిన్ అవ్వవచ్చు.

ఆన్‌లైన్‌లో అప్లికేషన్ ఫారం నింపి, సమీపంలోని పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పీఎస్‌కే) లేదా పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో (పీఓపీఎస్‌కే) అపాయింట్‌మెంట్ తీసుకోవాలి.

**నిర్ణీత ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలి...**

షెడ్యూల్ చేసిన తేదీన పీఎస్‌కే లేదా పీఓపీఎస్‌కేకు వెళ్లి బయోమెట్రిక్ వివరాలు అందించి, డాక్యుమెంట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి.

**ఈ-పాస్‌పోర్ట్‌తో ప్రయోజనాలెన్నో..**

ఈ కొత్తతరం పాస్‌పోర్ట్‌ల వల్ల పౌరులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

**అధిక భద్రత:** చిప్‌లో వ్యక్తిగత, బయోమెట్రిక్ వివరాలు భద్రంగా ఉండటం వల్ల పాస్‌పోర్ట్ దుర్వినియోగం అయ్యే అవకాశం చాలా తక్కువ.

**మోసాలకు అడ్డుకట్ట:** ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీ కారణంగా ఈ-




పాస్‌పోర్టులను నకిలీ చేయడం లేదా ట్యాంపరింగ్ చేయడం దాదాపు అసాధ్యం.

**వేగవంతమైన సేవలు:** విమానాశ్రయాల్లో ఇమ్మిగ్రేషన్ అధికారులు పాస్‌పోర్ట్‌ను పూర్తిగా తెరవకుండానే, కాంటాక్ట్‌లెస్ పద్ధతిలో చిప్‌లోని వివరాలను వేగంగా స్కాన్ చేసి ప్రక్రియను పూర్తి చేస్తారు.

**అంతర్జాతీయ గుర్తింపు:** ఈ పాస్‌పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణాలు చేయవచ్చు.

# భారీ ఆర్థిక ఎజెండ..!

### పలు బిల్లులకు సవరణలు?
### పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో సభ ముందుకు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** రాబోయే పార్లమెంటు వర్షాకాల సమావేశాలు భారీ ఆర్థిక ఎజెండాకు వేదిక కానున్నాయి. ఇందులో పలు కీలక బిల్లులను తీసుకురావటానికి కేంద్రం సిద్ధమవుతున్నది. దీనికి ఇప్పటికే ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తున్నది. దేశ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులకు ఊతమివ్వటం, విలువ సృష్టిని ప్రోత్సహించే లక్ష్యంగా ఈ ఆర్థిక ఎజెండా ఉండనున్నట్టు సమాచారం. పలు బిల్లులకు సవరణలు ఉండనున్నట్టు తెలుస్తున్నది. ఇందులో ది ఇన్సూరెన్స్ (సవరణ) బిల్లు, దివాలా మరియు దివాలా కోడ్ (ఐబీసీ), 2016లను పరిశీలన, ఆమోదం కోసం సభలో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని అధికారిక వర్గాలు చెప్తున్నాయి. వీటితో పాటు కొత్త సరళీకృత



ఆదాయపు పన్ను బిల్లుపై పార్లమెంట్ సెలక్ట్ కమిటీ నివేదికను సమర్పించటాన్నిబట్టి.. ఆ చట్టాన్ని కూడా అదే సమావేశంలో ఆమోదించే అవకాశం ఉన్నదని వివరిస్తున్నాయి. బీమా బిల్లు డివిడెండ్‌లను స్వదేశానికి తరలించటం, విదేశీ యాజమాన్యంలోని బీమా సంస్థల కీలక నిర్వహణ సిబ్బంది నియామకంపై ప్రస్తుత మార్గదర్శకాలు, షరతులను కూడా సడలించటంలో కీలకం కానున్నది. ఈ బిల్లు.. బీమా చట్టం, బీమా నియంత్రణ మరియు అభివృద్ధి అథారిటీ చట్టం, ఎల్ఐసీ చట్టాలను సవరిస్తుంది. ఎస్ఐసీ చట్టానికి చేసిన సవరణ ప్రభుత్వ యాజమాన్యంలోని బీమా సంస్థలకు సిబ్బంది నియామకం, శాఖ కార్యాలయాల ప్రారంభంపై పూర్తి స్వేచ్ఛను ఇవ్వటం ద్వారా వారికి మరింత స్వయంప్రతిపత్తిని ఇవ్వటం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇక ఫిబ్రవరిలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. ఈ ముసాయిదా చట్టాన్ని బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని లోక్‌సభ సెలక్ట్ కమిటీకి పంపారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల మొదటి రోజున కమిటీ తన నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. ప్యానెల్ దీనిని సమర్పిస్తే.. బిల్లును ఈ సెషన్‌లోనే తీసుకోవచ్చని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. అయితే, వీటితో పాటు ఇప్పటి వరకు చర్చలోకి రాని, బీజేపీ కోర్ ఎజెండాలో భాగంగా ఉన్న కీలకమైన ఇతర ఏవైనా బిల్లులను మోడీ సర్కారు ఈ సమావేశాల్లో తీసుకువచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని విశ్లేషకులు చెప్తున్నారు. రానున్న బీహార్ ఎన్నికలను కూడా దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాల పనితీరు కూడా ఉండొచ్చని అంటున్నారు.

## నూతన ఎస్ఐ గా వచ్చిన సందీప్ భీంగల్ మండల్ లో జోరుగా విక్రయిస్తున్న డ్రగ్స్ తల పట్టుకుంటున్న పోలీసు శాఖ



### డ్రగ్ ఫ్రీ తెలంగాణ మహోద్యమ అవగాహన ర్యాలీబివిద్యార్థి సేన
### విద్యార్థి సేన ఆధ్వర్యంలో డ్రగ్ ఫ్రీ తెలంగాణ 100 రోజుల

**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 3 (అఖండ భూమి న్యూస్):** మహోద్యమం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు భీంగల్ మండలంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు విద్యార్థులు గంజాయి డ్రగ్స్ మరియు చెడు వ్యసనాలకి అలవాటు పడరాదని మరియు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈ గంజాయి డ్రగ్స్ లాంటి వాటిని క్షేత్రస్థాయి నుంచి నిర్మూలించాలని తెలంగాణ రాష్ట్రం అంతట 100 రోజులు కార్యక్రమాలు చేపట్టామని విద్యార్థి సేన జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ నాయక్ అన్నారు మరియు విద్యార్థుల్లో మానసిక శారీరక ఒత్తిడికి లోనవకుండా ఉండాలంటే విద్యతోపాటు ఆటలు ఎంతగానో అవసరమని అన్నారు ఇలాంటి డ్రగ్స్ మరియు గంజాయి లాంటి వాటి మీద పోలీస్ శాఖ మరియు ఎక్సైజ్ శాఖ వారు ప్రత్యేక దృష్టి పెట్టి గంజాయిని నిర్మూలించాలని అన్నారు గంజాయి మాఫియా కు నియోజకవర్గం లో మూడు పువ్వులు ఆరు కాయలు లాగా వ్యవహారం నడుస్తుంది గంజాయి అఫీమ్ లాంటి అలవాటులకు యువకులు దూరం ఉండాలని భీంగల్ ఎస్ఐ యువకులకు కోరారు ఈ సమావేశంలో పోలీస్ శాఖ వారు మరియు విద్యార్థి సేన నాయకులు ప్రణయ్ వికాస్ సిద్దు అజయ్ అంజి అరవింద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త



**బెల్లంపల్లి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల్ మెట్టుపల్లి గ్రామానికి చెందిన ముడిమడుగుల తులసిని(36)ను తనభర్త ముడిమడుగుల తిరుపతి అనుమానంతో నిద్రిస్తున్న సమయంలో గొడ్డలితో దాడీ చేసి హత్యచేసాడు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ.. ముడిమాడుగుల తిరుపతి తాగుడుకు బానిసయ్యి పనిపాట లేకుండా ఇంట్లోనే ఉంటూ తాగుడుకు బానిసయ్యడు,భార్య పనికి వెళుతు కుటుంబ పోషణ చూసేది. తిరుపతి తన భార్య తులసిపై అనుమానం పెంచుకొని ఈరోజు ఉదయం నిద్రిస్తున్న అతని భార్య తులసిపై గొడ్డలితో దాడి చేసి హతమార్చాడు. దాడిలో తులసి అక్కడికక్కడే మృతిచెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహనికి పోస్టుమార్టం నిమిత్తం బెల్లంపల్లి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది...

## గండేపల్లి లో పలువురిని పరామర్శించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లాగండేపల్లి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం గండేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడ్ల తాతారావు తల్లి సింహాచలం ఇటీవలే మృతి చెందడంతో తాతారావును వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్, అదే గ్రామానికి చెందిన వల్లూరి పద్మ కుమార్తె ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జ్యోతుల నవీన్ ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, అక్కిన సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబును కలిసిన నాయకులు

### అప్పన దొరబాబు, అద్దేపల్లి గణేష్



**నర్సీపట్నం అనకాపల్లి జిల్లా జూలై 3 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన్న దొరబాబు నర్సీపట్నం టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంచకర్ల రమేష్ బాబుతో పలు విషయాలపై చర్చించడం జరిగిందన్నారు ముఖ్యంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారని అన్నారు అలాగే జనసేన పార్టీ మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరు కృతనిత్యంతో కృషి చేసినప్పుడే జనసేన అధినేత డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాన్ని సాధించిన వారు అవుతామని తెలిపారు అన్నారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జనసేన పార్టీ నాయకులు మారిశెట్టి రాజా సహదేవుడు మురళి నమ్మి రమణ రాజు శుకల నాని నిద్ర కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## యల్లమిల్లి పంచాయతీ కార్యదర్శి కి రోడ్డు ప్రమాదంలో గాయాలు

### పరామర్శించిన సీనియర్ టిడిపి నాయకులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (సీఎం)



**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం యల్లమిల్లి పంచాయతీ సెక్రెటరీగా పనిచేస్తున్న సత్యనారాయణ కి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో కాలికి గాయాలయ్యాయి. రాజనగరం జిఎస్ఎల్ హాస్పిటల్ లో వైద్యం స్వగ్రామం రాజనగరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. వారిని గురువారం యల్లమిల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, దేవిశెట్టి బాబ్జి పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అని తెలుసుకున్నారు.

## పాడేరు లో వైసిపి సమావేశానికి మండల నాయకులు తరలి రావాలి

### వైసిపి మండల అధ్యక్షుడు" బిడిజన అప్పారావు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 3 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రమైన పాడేరులో ఈ నెల నాలుగున అల్లూరు జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర్ రాజు ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి మండల నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో బిడిజన అప్పారావు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహించే సమావేశానికి వైసిపి నాయకులు ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు అన్నారు. కావున ఈ సమావేశానికి జడ్పిటిసి ఎంపిటిసిలు సర్పంచులు మాజీ సర్పంచులు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు లు. వివిధ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు అందరూ తప్పనిసరిగా ఈ సమావేశంలో పాల్గొనాలని పిలుపు పిలుపునిచ్చారు

## కిక్ బాక్సర్లను అభినందించిన సి ఆర్ సి కార్యవర్గం






**ఆలమూరు, జూలై 3 (అఖండ భూమి న్యూస్):** విశాఖపట్నం ఆర్ కె బీచ్ నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్ మదర్ తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు మెడలు సాధించినట్లు సీనియర్ గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు తెలిపారు. సీనియర్స్ బాయ్స్ 66 కేజీల విభాగంలో జి వీరబాబు సిల్వర్ మెడల్ సాధించగా గర్ల్స్ సీనియర్స్ 45 కేజీల విభాగంలో తాతపూడి ఐశ్వర్య సిల్వర్ మెడల్, 42 కేజీల విభాగంలో గొల్లపల్లి చంద్రిక బ్రాంజ్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను గురువారం స్థానిక అక్షర థియేటర్ ఆవరణలో సి ఆర్ సి అధ్యక్షులు తాడి నాగ మోహన్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వారు పలుచోట్ల ఉచిత శిక్షణ ఇస్తూ విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో విజేతలగా తయారు చేసినందుకు వారిని అభినందించారు. ఇలాంటి క్రీడాకారులకు రావులపాలెం కాస్మోపాలిటీ రిక్రియేషన్ క్లబ్ (సిఆర్ సి) కార్యవర్గం ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ సి ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి వీర రాఘవరెడ్డి,సి ఆర్ సి మాజీ ప్రధాన కార్యదర్శి కర్రి అశోక్ రెడ్డి, మదర్ తెరిసా స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్ టి అబ్బులు, డైరెక్టర్ టి వెంకటలక్ష్మి, సీనియర్ కోచ్ మెరుపే సత్య కాంత్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులను ప్రోత్సహిస్తున్న గుడిసే ఆది కృష్ణమ్మ సేవా సమితి

### కళాకారులకు తన వంతుగా కృషి చేస్తానన్న...
### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి గుడిసె అది కృష్ణమ్మా...





**జూలై 3 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు ఆదోని నియోజకవర్గం పరిధిలోని బైచిగేరి గ్రామానికి చెందిన్న టీడీపీ సీనియర్ నాయకుడు బెస్త ఓంకార్ ఆధ్వర్యంలో బేచిగేరి గ్రామం నందు ఎస్సీ కాలనీలో నివసిస్తున్న టువంటి డప్పు కళాకారులకు 12 డప్పులను ఆదోని మాజీ టిడిపి ఇంచార్జ్ మరియు టిడిపి రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి గుడిసె అది కృష్ణమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం గుడిసె హరికృష్ణ మాట్లాడుతూ డప్పు కళాకారులకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు డప్పు కళాకారులకి గుడిసే ఆది కృష్ణమ్మ చేతుల మీదుగా గ్రామంలో ఉన్న డబ్బు కళాకారులకి ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి సీనియర్ నాయకులు ఆంజనేయ ,దస్తగిరి, డబ్బా రాముడు,టిడిపి సీనియర్ ఖాసిం ,అశోక్, రాజశేఖర్, వెంకటేష్, దేవరం, చిన్నస్వామి,అంజి, రాజు, గౌరవుసేని,మైనార్టీ సీనియర్ నాయకులు శాదిక్ వలి, కార్బన్ పేట టిడిపి నాయకుడు లక్ష్మీనారాయణ, గ్రామ టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఖానాపూర్ మండల కేంద్రంలో ఈరోజు నూతన కమిషనర్ గా బాధ్యత చేపట్టిన

కమిషనర్ సుందర్ సింగ్



**నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జూలై 3 (అఖండ భూమి న్యూస్):** ఖానాపూర్ నియోజకవర్గం కమిషనర్ కార్యాలయంలో ఈరోజు నూతన మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన జామ మస్జిద్ అధ్యక్షుడు జహీర్ కమిటీ సభ్యులు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి ఇటీవలే బదిలీపై వచ్చిన మున్సిపల్ కమిషనర్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సుందర్ సింగ్ ను జామా మస్జిద్ అధ్యక్షులు మహమ్మద్ జహీర్ అహ్మద్ కమిటీ సభ్యులతో కలిసి గురువారం మున్సిపల్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి మొక్కను అందించి సన్మానించారు. కమిటీ అధ్యక్షుడు జహీర్ మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలు నీ పరిశీలించి పనులు చేపట్టాలని కమిషనర్ గారిని కోరడం జరిగింది వర్షాకాలం కావడంతో పరిశుభ్రతపై ప్రత్యేకంగా దుష్టి పెట్టాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలపై కమిషనర్ గారితో చర్చించడం జరిగిందని జహీర్ చెప్పారు రోడ్ల పైన చెత్త వెయ్యకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మురికి కాలువలు నీళ్లు ఆగకుండా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది గ పేర్లు తీయకపోతే దోమలు ఉండవలెను మలేరియా జరాలసుంటిది వర్షాకాలంలో దోమలు పుడితే రోగాల పాలు పడతారని చెప్పారు ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో జమ మస్జిద్ కోశాధికారి మునీర్ ఉద్దీన్, సభ్యులు నసురుల్లా ఖాన్, మొహమ్మద్ సాజిద్, సయ్యద్ జియా, పట్టణవాసులు షేక్ షాకీర్, అబ్దుల్ మొయిస్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

## పాల సంఘం చైర్మన్ ను సన్మానించిన కురుమ సంఘం నాయకులు



**ఆలేరు జూలై 3 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీకృష్ణ పాల సహకార సంఘం చైర్మన్ గా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మండల టిడిపి అధ్యక్షులు మల్ రెడ్డి సాంబిరెడ్డి ని గురువారం నాడు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకంటి శంకర్, కురుమ సంఘం నాయకులు జెట్ట సిద్ధులు, భేతి రమేష్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ లో ఆర్పి మ్యారేజ్ బ్యూరో వెహికల్ కన్సల్టెంట్ ప్రారంభోత్సవం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గురువారం ఆర్పి మ్యారేజ్ బ్యూరో అండ్ వెహికల్ కన్సల్టెంట్ ప్రారంభించిన బిషప్ డాక్టర్ దాస్ ఎల్లం మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ,బిక్నూర్ మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ కుంచాల శేఖర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం యజమానీ దేవోల్లా రాములు మాట్లాడుతూ ఇక్కడ అన్ని రకాల వాహనాలు కొనబడును అమ్మబడును అని అన్ని రకాల సంబంధాలు చూడబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమకొండ మండల నాయకులు నల్లపు శ్రీనివాస్ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు మండల అధ్యక్షులు అనంతరెడ్డి,షమ్మీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, అబ్రబోయిన స్వామి, బొమ్మెర శ్రీనివాస్ కనగంటి నాగరాజ్, పాలకుర్తి శేఖర్, నయీమ్, శంకర్ బట్టింకి బాలరాజ్, పాత్రికేయులు పిన్నం రామచంద్రం, అందే గణేష్, ముదాం శివశంకర్, అబ్రబోయిన శ్రీనివాస్, దొంతుల సంతోష్ కుమార్, దోర్నాల ప్రవీణ్, ఏపిఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



**వైరా జూలై 3 (అఖండ భూమి న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని సొంత బజారుకు చెందిన మోటపోతుల ముత్యాలు గత కొంతకాలంగా గుండె చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మార్పు 18 సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత గురువారం నాడు ముత్యాల్ నివాసం కి వెళ్లి వారి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపద కాలంలో ఉన్న వారికి సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటాపోతుల హైమావతి, గుడిమెట్ల మోహన్ రావు, ఓర్సు సీతయ్య, దేవుళ్ళ కృష్ణ, బత్తుల ప్రమీల, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు....

## చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ ను సన్మానించిన ఉపాధ్యాయులు

-ప్రపంచ చార్టెడ్ అకౌంటెంట్ డే సందర్భంగా



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 3 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ప్రపంచ చార్టెడ్ అకౌంటెంట్ డే సందర్భంగా పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం రాజశేఖర్ కార్యాలయానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలకు మౌలిక వసతులు, సీలింగ్ ఫ్యాన్ లు, ట్యూబ్ లైట్ల కొరత ఉందని వీటిని ఈ ఆర్ ఫౌండేషన్ తరపున డొనేట్ చేయాలని ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. రాజశేఖర్ తండ్రి రామదాసు ఉపాధ్యాయులు తామంతా ఆయన శిష్యులమని రామదాసు పేరుతో సహాయక కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందని, ఈ ఆర్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు సోషల్ మీడియాలో చూస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. సీఏ రాజశేఖర్ సన్మానించిన వారిలో ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటరమణ చారి, రాజకుమార్, దోండి లక్ష్మణ్, ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రాంప్రసాద్ ఉన్నారు.

## పార్టీ నాయకుల పిల్లల చదువులకు ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు....



**ఆత్మకూర్ ఎం జూలై 3 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ యం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గట్టు అశోక్ గత కొన్ని నెలల క్రితం జరిగిన లారీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కుడికాలు కోల్పోవడం జరిగింది. ఆయన ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వారి పిల్లల చదువు కోసం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆత్మకూర్ ఎం మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ గురువారం నాడు అశోక్ నివాసానికి వెళ్లి అశోక్ ను పరామర్శించి, కుటుంబ ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల చదువుల కోసం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న, సాయి సేవ సమితి అధ్యక్షురాలు బిసు ధనలక్ష్మి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి అజీమ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, నాయకులు నాతి రాజు, రంగ సత్యనారాయణ, పంజాల కృష్ణమూర్తి, విద్యార్థి విభాగం అధ్యక్షులు గడ్డం సతీష్, నాయకులు గట్టు శంకర్, మాద సత్తయ్య, బండ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు....

# వివిధ పరిశ్రమలలో సమ్మె నోటీసును అందజేసిన సిఐటియు నాయకత్వం









**రంగారెడ్డి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి చీరని అన్యాయం చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ కార్మిక సంఘాల ప్రతినిధులు గురువారం నాడు రంగారెడ్డి జిల్లాలోని వివిధ పరిశ్రమల యాజమాన్యాలకు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ కాలం%శ్రీశీ% పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను మోడీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడానికి సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. నాలుగు లేబర్ కోడ్లలో కనీస పని గంటలను 12 గంటలకు పెంచుతూ మోడీ ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ కల్పించిందని ఆరోపించారు. కార్మికులకు పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లు అమలు అయితే కార్మిక వర్గం యాజమాన్యాలను కనీస వేతనం ఇవ్వమని అడిగే హక్కును సైతం అరించుకుపోతుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేవరకు కార్మిక వర్గాన్ని పోరాటాల వైపు మళ్లించాలని సిఐటియు దేశంలోని అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి ముందుకు సాగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, కార్మిక వర్గానికి మద్దతు తెలుపుతూ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వరుణ్ మోటర్, శ్రీరామ ఇండస్ట్రీ, టాటా ఇండస్ట్రీ, టాటా జస్వార్ ఇండస్ట్రీస్ సేల్స్ పాయింట్, ఎస్ ఆర్ ఎమ్ టి, టాటా అశోక్ లేలాండ్ సర్వీస్, శ్రీనివాస ట్రావెల్స్ సర్వీస్, మహేంద్ర మోటార్స్ ఇతర పరిశ్రమల యాజమాన్యాలకు కార్మికులతో కలిసి సమ్మె నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆలేటి ఎల్లయ్య, ది హైదరాబాద్ ఆటో నగర్ మెకానికల్ అండ్ టెక్నీషియన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నందగిరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం ద్వారా కార్మిక శక్తిని చాటి చెప్పాలి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి....





**వైరా జూలై 3 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న జరిగే తేజవార్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) డివిజన్ కార్యదర్శి అర్జునరావు. గురువారం నాడు ఖమ్మం జిల్లా వైరా పట్టణ కేంద్రంలో టియుసిఐ, సిఐటియు, ఏఐటీయూసీ, బిఆర్టియు, ఐఎన్టియుసి ఇతర కార్మిక సంఘాల సమావేశానికి టియుసిఐ వైరా డివిజన్ కార్యదర్శి యలదండి బాబు అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సంకీర్త ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, జులై 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో అసంఘటిత, సంగటిత రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేస్తామని బాహాటంగా ప్రకటించి, అమలుకు కోరుకుంటున్నాదని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటల పంచాంగం మార్చిందని చెప్పారు. రాత్రి పని సమయాలలో మహిళలను చేయించేందుకు నిర్ణయించిందని తెలిపారు. దేశంలో అనేక రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ల సాకుతో కార్మిక సంఘాల నమోదు కఠిన తరం చేశాయని ఆరోపించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి, దశాబ్ద కాలం పాటు కార్మిక వర్గం పోరాడి సాధించిన కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల కోసం జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు కుదురుపాక దుర్గయ్య, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కన్వీనర్ అనుముల రామారావు, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతని చలపతిరావు,గుమ్మల్ల నరసింహారావు, కందుల అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులు వసూలు చేస్తే నిషేధించాలి



ఫీజు బకాయిలు ఇవ్వకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటే..

విద్యార్థులకు స్కూటీలు ల్యాప్టాప్ లు ఇంకెప్పుడు ఇస్తారు?

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను నిషేధించాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భయపడుతుందని, ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీకి రాష్ట్ర ప్రభుత్వం ,విద్యాశాఖ వత్తాసు పలుకుతున్నాయని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలంటూ గురుకులాలను నిర్వీర్యం జి చేసే కుట్ర చేస్తున్నాడని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థులు ప్రభుత్వంకి విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తారని, ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని, విద్యార్థులకు ఐదు లక్షల భరోసా కార్డు, ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్టాప్ లు ఇంకెప్పుడు ఇస్తారని, ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కన్వీనర్ పసుల శివ ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి అక్షరాలతో లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నారని అన్నారు.,ప్రభుత్వం అధిక ఫీజులను నియంత్రించకుండా ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసుగా వ్యవహరిస్తుందని, అధిక ఫీజులు వసూలు చేస్తే సీజ్ చేయాలని ఆ దమ్ము ధైర్యం విద్యాశాఖ అధికారులకు లేదని, రాష్ట్ర విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఒక్క రూపాయి ఎక్కువ ఫీజు వసూలు చేస్తే ఆ విద్యాసంస్థను నిషేధించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆర్టీసీ బస్ పాస్ చార్జీలను పెంచడం సరికాదని విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగంపై సమీక్ష చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విద్యారంగం గాడి తప్పిందని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేవని అన్నారు. ప్రభుత్వ గురుకులాలకు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు బిల్లులు చెల్లించక అందులో చదివే విద్యార్థులు ఇంటి వద్ద ఉండే పరిస్థితి ఉందని, పాఠశాల కళాశాలలో యూనివర్సిటీలలో టీచింగ్ ,నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలన్నారు. గురుకులాలు మోడల్ స్కూల్లో, కేజీబీవీ లలో నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వం సీఎం నిత్యం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను అద్భుతంగా నిర్మించాలని, వందల కోట్ల నిధులు ఇస్తున్నామని అంటున్నారు. తప్ప ప్రస్తుతం ఉన్న గురుకులాలు, మోడల్ స్కూల్స్ ,కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనపై నిధుల కేటాయింపు పై దృష్టి సాధించడం లేదని, రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ పాఠశాల,కళాశాలల గుర్తింపు రద్దు చేసే విధంగా కఠిన చట్టం తేవాలని అన్నారు. ప్రతి ప్రైవేట్ విద్యాసంస్థ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో ఆ విద్యాసంస్థల ముందు ధర్నాలు చేస్తామని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్నఫీజురీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిల విడుదల పై ఇచ్చిన మాట తప్పుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి గాలి మోటార్లలో తిరగడానికి డబ్బులు ఉంటాయి తప్ప విద్యార్థులు చదువులకు ఇవ్వడానికి డబ్బులు లేవా అని, విద్యార్థులకు ఓట్లు లేకపోతే వారి తల్లిదండ్రులకు ఉన్నాయని వారు అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకున్నారని ఉన్నారు. వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని , అన్ని రకాల బకాయిలను విడుదల చేస్తున్న ప్రభుత్వం విద్యార్థుల చదువులకు నిధులు విడుదల చేయకుండా జాప్యం చేయడం సరికాదని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకున్న నేపథ్యంలో అన్ని విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో బి కేటగిరి సీట్లను లక్షల రూపాయలకు అమ్ముతున్న కళాశాలలను బ్లాక్ లిస్టులో పెట్టాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశములో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోతు రఘురాం నాయక్, నాయకులు సంపత్,వంశీ సుమన్, గణేష్ , విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 3న సేయింట్ థామస్ హతసాక్షి డే

నేడు భారతీయ క్రైస్తవ దినోత్సవం

దుర్గం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు



**సూర్యాపేట,జూలై 3,(అఖండ బూమి న్యూస్):** సూర్యాపేట పట్టణ కేంద్రం స్థానిక 5వ వార్డు నందు తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు, బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ తన నివాసంలో ఘనంగా జూలై 3న " సేయింట్ థామస్ హతసాక్షి దినోత్సవం" సందర్భంగా దేశ ప్రజలకు భారతీయ క్రైస్తవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీ. శ. యేసు క్రీస్తు శిష్యులు అయినా 12 మంది లో ఒకరైన అపో. సేయింట్ థామస్ యేసు క్రీస్తూ డొక్కలో మరియు తన చేతి గాయములలో వ్రేలు పెట్టి చూసి నమ్మిన వాడు, క్రీ.శ 52లో భారత దేశంలోని కేరళ రాష్టంలోకి సువార్త నిమిత్తం వచ్చి అక్కడ నుండి తమిళనాడు కు సువార్త ను ప్రకటించి అనేకులను క్రీస్తూ లోని నడిపించారు, పరంగిమలై భారతదేశంలోని తమిళనాడులోని చెన్నైలోని ఒక చిన్న కొండ, గిండికి సమీపంలో మరియు చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయానికి చాలా సమీపంలో ఉందనీ. భారతదేశంలోని పురాతన సిరియన్ క్రిస్టియన్ కమ్యూనిటీ వారి చర్చి యొక్క మూలాన్ని సెయింట్ థామస్ ది అపోస్టల్ గా గుర్తించారనీ. సేయింట్ థామస్ 20 సంవత్సరాలు సువార్త ను ప్రకటించి క్రీ.శ 72లో మైలాపూర్ లో హతసాక్షిగా హత్యకు గురయ్యారని ఆయన మరణించిన దినం ప్రతి యేటా జూలై 3న పండుగగా జరపుకుంటరని అన్నారు. భారత దేశానికి సువార్త ఇంగ్లిష్ వారి ద్వారా రాలేదని, ఇశ్రాయెల్ నుండి వచ్చిందని గుర్తు చేస్తూ అది మాత్రమే కాకా వస్కోడీ గామా అమెరికా నుండి సముద్ర మార్గాన్ని మన దేశానికి కనిపెట్టకముందే భారతదేశం లో క్రైస్తవులు వున్నారని, ఇంకా బైబిల్ లోని పాత నిబంధనలోని పరో కాలం నానీ సమాజ మందిరం "చిన గోగు " కేరళ లోని కొచ్చి లో ఉందని అన్నారు.

## శాస్త్రీయ విద్యా విధానంకై ఉద్యమించిన విద్యార్థి నాయకులు శంకర్...

కోలా శంకర్ ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలి....



**ఆలేరు జూలై 3 (అఖండ భూమి న్యూస్):** దేశంలో శాస్త్రీయ విద్యా విధానంకై నిరంతరం విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ, ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని పాలక ప్రభుత్వాలపై ఉద్యమాలు సాగిస్తూ, విద్యార్థులను పోరుబాట పట్టించిన కోలా శంకర్ ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థులు పోరాటాలను ఉధృతం చేసి, విద్య హక్కు చట్టాన్ని అమలు చేసే వరకు ఉద్యమాలు నిర్వహించాలని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ ఎన్డిఆర్ కార్యాలయంలో పిడిఎస్యు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు కోలాశంకర్ 35వ వర్ధంతి కార్యక్రమాన్ని సబ్ డివిజన్ కార్యదర్శి అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వి బాల మల్లేష్, జన్నె మల్లేష్ తో కలిసి శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగంగా పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తున్న క్రమంలో ఓర్వలేని అతివాద రాడికల్స్ ముఠా ఆయనను గుడ్డలతో నరికి అతి కిరాతకంగా చంపారని గుర్తు చేశారు. ఆయనను భౌతికంగా ప్రజల నుండి దూరం చేయవచ్చు కానీ ఆయన ఆశయం గత 35 సంవత్సరాలుగా విద్యార్థులు, ప్రజల హృదయాలలో సజీవంగా నిలిచి ఉండి, అనేక విద్యార్థి, ప్రజా పోరాటాలకు నాంది పలికాయని చెప్పారు. శంకర్ ను హత్య చేసిన కిరాతకులు నేడు చరిత్ర చెత్తబుట్టలో కలిశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య, పిఓడబ్లు రాష్ట్ర కన్వీనర్ వరలక్ష్మి, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు టి శ్రావణ్, పి సాయిలు, సునీల్, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

శుక్రవారం 04-07-2025

# నేడు ఎల్బి స్టేడియంలో జరిగే సభకు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలి



పార్టీ శ్రేణులకు ప్రభుత్వ విప్ బీర్ల పిలుపు....

**తుర్కపల్లి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** నేడు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే సభకు ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి, విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సభకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్న తరుణంలో నిర్వహించే సభను విజయవంతం చేసి, అనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషిచేసి, కాంగ్రెస్ జెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించి, మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేసి, దేశంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న బీసీ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు ఈ సభ దోహదపడుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీలకు పెద్దపీట వేసి అన్నింట్లో అవకాశాలు ఇస్తూ, మోడీ ప్రభుత్వ మెడలు వంచి డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించి, బీసీలకు సముచిత స్థానం కల్పించే విధంగా పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు నిర్వహించ తలపెట్టిన సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, నార్మాక్స్ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ మోహన్ బాబు నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, ధనావత్ మోహన్ బాబు నాయక్, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు....


# నేడు ఎల్బి స్టేడియంలో జరిగే సభకు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలి

పార్టీ శ్రేణులకు ప్రభుత్వ విప్ బీర్ల పిలుపు....

**తుర్కపల్లి జులై 3. జూలై 3 (అఖండ భూమి న్యూస్):** నేడు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే సభకు ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి, విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సభకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్న తరుణంలో నిర్వహించే సభను విజయవంతం చేసి, అనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషిచేసి, కాంగ్రెస్ జెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించి, మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేసి, దేశంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న బీసీ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు ఈ సభ దోహదపడుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు.





తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీలకు పెద్దపీట వేసి అన్నింట్లో అవకాశాలు ఇస్తూ, మోడీ ప్రభుత్వ మెడలు వంచి డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించి, బీసీలకు సముచిత స్థానం కల్పించే విధంగా పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు నిర్వహించ తలపెట్టిన సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, నార్మాక్స్ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ మోహన్ బాబు నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, ధనావత్ మోహన్ బాబు నాయక్, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


## జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని రకాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం పిలుపు....




**రామన్నపేట జూలై 3 (అఖండ భూమి న్యూస్):** జులై 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సార్వత్రిక సమ్మెలో సమస్త కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ సమావేశం గొరిగే సోములు అధ్యక్షతన వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆవాలనిపించే కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ హక్కుల కోసం ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారా సాధించుకున్న గత కార్మిక చట్టాలను కాలరాస్తూ నూతన లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక హక్కుల్ని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడి, కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల నాయకులు బందెల బిక్షం, నకిరేకంటి రాము, వంగాల మారయ్య, గాద ఎల్లయ్య, పాలం అంజయ్య, తుర్కపల్లి నరేష్, శ్రీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు...

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డెస్క్ బెంచీల ప్రధానం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి 6 వ వార్డు సరంపల్లి ప్రాథమిక పాఠశాలలో రోటరీ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ వారు డెస్క్ బెంచీలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అలాగే డెస్క్ బెంచెస్ లు డొనేట్ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి పెద్ద సాయిలు, నిట్టు గంగాధర్ రావ్, బక్కన్నగారి రాజు, ముల్క రాజు, బక్కనగారి హన్మాండ్లు, మామిండ్ల అశోక్, సంగీశెట్టి రాజు, రామాంజనేయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొన్నాల సంధ్య, ఉపాధ్యాయులు సుధారాణి, రాజయ్య, శిరీష, యమున విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ లో మోసం

ప్రజల సొమ్ముతో యదేచ్ఛగా తమ వాహనాలకు చార్జింగ్....









**యాదగిరిగుట్ట జూలై 3 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని విద్యుత్ సబ్స్టేషన్లో విద్యుత్ ఉద్యోగుల ఆగడాలకు అడ్డు అదుపే లేకుండా పోయిందని పలువురు అనుకుంటున్నారు. గురువారం నాడు సబ్ స్టేషన్ లో పనిచేసే లైన్ ఇన్స్పెక్టర్లు తమ ఎలక్ట్రిక్ (కార్లకు) వాహనాలకు సబ్ స్టేషన్ లో చార్జింగ్ పెట్టుకుంటూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. తమ నివాసాలలో చార్జింగ్ పెట్టుకుంటే విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వస్తుంది అనుకొని ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. నిత్యం సబ్స్టేషన్కు వచ్చిన తర్వాత సబ్ స్టేషన్ లో ఉన్న విద్యుత్ తీగల నుండి తమ వాహనాలకు చార్జింగ్ పెట్టుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ఇదేమి పని అని అడగగా తమ చరవానిలలో చార్జింగ్ ఎలా పెట్టుకుంటున్నామో వాహనాల సైతం అదే తరహాలో చార్జింగ్ పెట్టుకుంటున్నామని నిర్మోహమాటంగా సమాధానం ఇవ్వడంతో అక్కడివారు ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే జిల్లా స్థాయి విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ అక్రమంగా వినియోగించుకుంటున్న ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు....

## అంబేద్కర్ ను అవమానించిన వ్యక్తి పై చర్యలు

తీసుకోవాలని దళిత సంఘాల డిమాండ్




**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 3 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాదు జిల్లా కేంద్రం లోని టానా గల్లి కి చెందిన బండారి రఘురామ్ యాదవ్ అనే వ్యక్తి అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడినందుకు అతని పై భీంగల్ పోలీసులకు పిర్యాదు చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భీంగల్ ఎస్సై సందీప్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి చెందిన రఘురామ్ యాదవ్ సిర్పూర్ కాగజ్ నగర్ కు చెందిన దళిత యువతిని 2021 లో ప్రేమించి వివాహం చేసుకోవడం జరిగింది. తీరా కొన్ని సంవత్సరాలు యువతి ని వాడుకుని మోసం చేయడమే కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. తనకు న్యాయం చేయాలని యువతి ఫోన్ ద్వారా సంప్రదించగా కులం పేరుతో దుశించడం తో పాటు దళితుల ఆరాధ్య దైవం అయిన అంబేద్కర్ ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కులం పేరుతో దుశించడం తో పాటు అంబేద్కర్ ను అవమానించిన రఘురామ్ యాదవ్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసి, చట్టప్రకారం శిక్షించాలని పిర్యాదు లో దళిత సంఘం సభ్యులు పేర్కొన్నారు ఫిర్యాదు చేసిన దళిత సంఘాల నాయకులు చెందిన వాళ్లు డి ఎస్ రవి పర్స నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్





**తుర్కపల్లి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం నాడు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఎన్నికలకు సంబంధించిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ, ప్రజల మన్ననలను పొందడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, నర్మాక్స్ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## సదాశివ నగర్ ఎస్సై బదిలీ



**సదాశివ నగర్ జూలై 3 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ గురువారం నాడు బదిలీ అయ్యారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ప్రజలతో సన్నిహితంగా ఉంటూ ప్రజల మండలాలు పొందిన ఆయన బదిలీపై వెళ్లడం బాధాకరమని ప్రజలు అన్నారు. రంజిత్ పై దేవునిపల్లి పోలీస్ స్టేషన్కు బదిలీపై వెళుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు....

## మెకానిక్ ల ఐక్యత వర్ధిల్లాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ మెకానిక్ డే సందర్భంగా పట్టణంలో కామారెడ్డి జిల్లా టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెకానిక్స్ అందరు పాల్గొని మెకానిక్ జెండా ఆవిష్కరణ చేశారు. మెకానిక్ ల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా మెకానిక్ లా ఐక్యత కోసం పాటుపడతానని అన్నారు. పట్టణ కార్యదర్శి రాజు మాట్లాడుతూ, మెకానిక్స్ అంటే ప్రాణం లేని మోటర్ వాహనాలకు ప్రాణం పోసే డాక్టర్లమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ రావు, మాచారెడ్డి శ్రీనివాస్, ధనరాజ్, విష్ణు, విజయ్, సంజీవ్, నిజామాబాద్ రాజన్న, రాజేష్, విజయ్, డిచ్పల్లి శ్రీనివాస్, ఇందల్వాయి మనోజ్ జిల్లాలోని మెకానిక్స్ పాల్గొన్నారు.

## మాదిగల శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలి



**యాదగిరిగుట్ట జూలై 3 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల నాయకులు బొట్టు ప్రభాకర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్ గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి మాదిగల శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. మాదిగలు, మాదిగ ఉప కులాలు సమాజంలో గౌరవంగా బ్రతికేందుకు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం, త్యాగం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు మండల ఇంచార్జి బూడిద జానీ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు సుంచు ప్రేమ్ కుమార్ మాదిగ, బొట్టు ప్రభాకర్ మాదిగ, కన్నాయి అంజి మాదిగ, పాండు మాదిగ, మోత్కుపల్లి రాజు మాదిగ, కన్నాయి రాములు మాదిగ, మోత్కుపల్లి నరసింహులు మాదిగ, కన్నా విజయ్ కుమార్ మాదిగ, పూలేపాక కిరణ్ మాదిగ, రాజన్ మాదిగ, కన్నాయి ఎల్లయ్య మాదిగ, పులేపాక ఎల్లయ్య మాదిగ, మోత్కుపల్లి ఎల్లమ్మ మాదిగ, కన్నాయి జయ మాదిగ, పులపాక అండాలు మాదిగ, బొట్టు కిష్టమ్మ మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

## సోషల్ మీడియా నాయకులు భరత్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎంపీ...



**భువనగిరి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** భువనగిరి సోషల్ మీడియా నాయకులు దేశాల భరత్ జన్మదిన సందర్భంగా గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హెూటల్ నిర్వహించిన జన్మదిన కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై భరత్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, ఎండి అతహార్, తదితరులు పాల్గొన్నారు...

## పిఎసిఎస్ సీఈఓ పై దాడి హేయమైనా చర్య.

ఎరువుల పంపిణీ పై రాజకీయాలు మానుకోవాలి.

వ్యక్తిగత కక్షలతోనే దాడికి పాల్పడ్డారు.



**సూర్యాపేట, జూలై 3 (అఖండ భూమి న్యూస్):** పిఎసిఎస్ సీఈఓ పై దాడి చేయడం హేయమైన చర్య అని పిఎసిఎస్ చైర్మన్ మారిపెద్ది మంగమ్మ, వైస్ చైర్మన్ కొనతం స్టాలిన్ రెడ్డి లు అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం పిఎసిఎస్ లో రైతులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 1వ తేదీన పిఎసిఎస్ తిమ్మాపురంలో రైతులకు సీఈవో ఊర సత్యనారాయణ రైతులకు ఎరువులు పంపిణీ చేస్తుండగా డీసీఎంఎస్ కు సంబంధించిన వ్యక్తి ఇందుర్తి జితేందర్ రెడ్డి పిఎసిఎస్ సీఈఓ సత్యనారాయణ, ఎల్గూరు వెంకన్న పై దాడి చేసి గాయపరచడం సరైన చర్యకాదన్నారు. గత 30 సంవత్సరాలుగా పిఎసిఎస్ లో ప్రజలకు సేవలు చేస్తున్న సత్యనారాయణ పై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ. రాజకీయాలకతీతంగా రైతులకు విత్తనాలు, ఎరువలను అందిస్తూ తాన విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. రైతులకు ఏ చిన్న సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకుపోవాలి కానీ ప్రత్యక్షంగా దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కేవలం వ్యక్తిగత కక్షలు దృష్టిలో ఉంచుకొని నాపై దాడి చేశారని ఆరోపించారు. బిజెపి నాయకులు మీలా కృష్ణయ్య మాట్లాడుతూ. అధికారులపై ప్రత్యక్ష దాడి చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఇలాంటి దాడి వల్ల తిమ్మాపురం గ్రామంలో అభివృద్ధి పనులు ఆగిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఏ స్ సభ్యులు చల్లా వేణుధర్ రెడ్డి, మంగదొడ్ల మల్లయ్య, బొల్లం సుజాత, జ్యోతుల రాంబాయమ్మ, రైతులు దేశడి సందీప్, ఎడ్ల అమరేంద్రరావు, బొడ్డు బొందమ్మ, జ్యోతుల నాగయ్య, మంగదొడ్ల సత్యనారాయణ, మధుసూదన్, పాలెల్లి శీను, చామకూరి లక్ష్మయ్య, జీడి స్వామి, జీడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇండ్లు నిర్మాణం పనులు

తొందరగా చేపట్టాలని భీంగల్ మున్సిపల్ కమిషనర్ లబ్ధిదారులకు కోరియారు



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం అఖండ భూమి భీంగల్ జూలై 3 (అఖండ భూమి న్యూస్):** పట్టణములోనీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ది దారులకు బెస్మెంట్ పూర్తయిన లబ్దిదారుల ఖాతాలాయందు ఒక్క లక్ష రూపాయలని జమ చేయడం జరిగిందని భీంగల్ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ తెలపడం జరిగినది కావున పట్టాములోని మిగిలిన లబ్ది దారులందరు ఇండ్ల నిర్మాణం చేసుకోవాలని కోరడమైనది వర్షాకాలం కాబట్టి నిర్మాణ పనులు తొందరగా చేపట్టాలని నిర్మాణమైన పనులకు డబ్బుల కోర్తా ఏం లేదని కమిషనర్ గారు తెలిపారు బేస్మెంట్ కాగానే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం పడుతుందని చెప్పారు పనులు వేగవంతం చేపట్టేలాగా అధికారులు ఎప్పటికప్పుడు సర్వే చేసుకుంటా ఉండాలని కోరారు ఇంద్రమ్మ ఇల్లు డబ్బులు వచ్చిన లబ్ధిదారులు ప్రభుత్వానికి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు

## నరసింహులును సన్మానించిన పలువురు



**ఆలేరు జూలై 3 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన జల్లి నరసింహులు జిల్లా గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా గురువారం నాడు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ మల్ రెడ్డి సాంబిరెడ్డి, ఆలేరు పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకంటి శంకర్, నాయకులు జెట్ట సిద్ధులు, పేరపు రాములు, మహమ్మద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు....

## దొడ్డి కొమరయ్య ఉద్యమ స్ఫూర్తితో కురుమ సామాజిక హక్కుల కోసం ఉద్యమించాలి







**మహబూబ్ నగర్ జూలై 3 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఉద్యమ స్ఫూర్తితో కురుమ సామాజిక హక్కుల కోసం ఉద్యమించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం పిలుపునిచ్చారు. గురువారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వ్యతిరే గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి హాజరై ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచే కురుమలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకతను వివరించారు. భవిష్యత్తులో కురుమలు రాజకీయంగా, వ్యాపార పరంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు....

# నార్కట్పల్లి తహసిల్దార్ కార్యాలయానికి తాళం వేసి, నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు











**నార్కట్పల్లి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులకు పెండింగ్లో ఉన్న 7500 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, గురువారం నాడు నల్లగొండ జిల్లా నార్కట్పల్లి తహసిల్దార్ కార్యాలయానికి విద్యార్థులు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ యాదవ్, నాయకులు ఎడ్ల మహాలింగంలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి, బీసీ, ఈబిసి, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలు 7500 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నార్కట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెంటనే స్థలం కేటాయించి, భవనం నిర్మించాలని కోరారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీవిద్యార్థి, యువజన సంఘాల నాయకులు కావటి సత్యనారాయణ, మల్లేష్, శిరీష, రమాదేవి, వైష్ణవి, సుకుమార్, వారాహి, మనిషా, మనస, తదితరులు పాల్గొన్నారు....

# 700 సర్వే నెంబర్లు పేదలకు పట్టాలు ఇచ్చిన వారికి ఐదు లక్షల రూపాయలతో గృహ నిర్మాణానికి నిధులు కేటాయించాలి



**భువనగిరి జూలై 3 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని 700 సర్వేనెంబర్ లో పేదలకు పట్టాలు ఇచ్చిన వారికి ఐదు లక్షల రూపాయల ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం అవకాశం కల్పించాలని సిపిఎం రాష్ట్ర నాయకురాలు బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్డిఓకు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2005లో పేదలకు పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేసి, నేటి వరకు 20 సంవత్సరాలు గడుస్తున్న, పాలకులు మారుతున్న, ప్రభుత్వాలు మారిన నేటికీ వారి స్థలాన్ని అప్పజెప్పడంలో పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. వెంటనే పట్టా సర్టిఫికెట్లు కలిగిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనేకమంది పేదలు అద్దె ఇళ్లలో ఉండి, ఆర్థిక ఇబ్బందుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కుటుంబంలో సభ్యులు మరణిస్తే ఇంట్లో వేయకుండా చెట్ల కింద వేసి, హాస్పటల్ నుండి స్మశాన వాటికకు తీసుకువెళ్లి దహన సంస్కారాలు చేయవలసిన పరిస్థితి నెలకొన్నదని వివరించారు. ఎన్నికల హామీలలో ఇచ్చిన ప్రకారం ప్రజా పాలనలో పేదలకు ఇల్లు కట్టించేందుకు యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు కల్లూరి నాగమణి, పర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు....

# అంగరంగ వైభవంగా మొహరం



**యాదగిరిగుట్ట జూలై 3 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో గురువారం నాడు అంగరంగ వైభవంగా మొహరం పండుగను నిర్వహించారు. వెంకటేష్ ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు గడ్డం చంద్రం గౌడ్, గుండు నరసింహ గౌడ్ లు మొహరం విశిష్టత వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణం కన్వీనర్ పాపట్ల నరహరి, మత పెద్దలు గౌస్, చోటు, ఇమ్రాన్, కాలనీవాసులు సంఘం దశరథ, కోటా కరుణాకర్, ఏల్ల గౌడ్, దాసు, రజనీకాంత్, నాగరాజు, కాటబత్తిని శ్రీను, నవీన్, చింటూ, శివ, శ్యామ్, పరమేష్, కుమార్, గడ్డం మణిదీప్, ప్రతీక్, గుండు మనీ, మధు, సంతోష్, అరిసెల నాగరాజు, వేణు, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు....

# ఎమ్మెల్యే సత్యప్రభ సూపరిపాలన తొలి అడుగు ఇంటింటా ప్రచారం ఏలూరు గ్రామంలో నిర్వహించారు



**జూలై 3 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు పేరిట పార్లమెంటు సభ్యులు సానా సతీష్ బాబు తో కలిసి ఎమ్మెల్యే సత్య ప్రభ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఇంటింటికి తిరుగుతూ ,కరపత్రాలు పంచుతూ చేసిన ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి పనులను, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు గ్రామంలో మహిళలు వృద్ధులు, దివ్యాంగుల తో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ పాలన పట్ల ఎమ్మెల్యే పనితీరు పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు రోడ్లు వేస్తున్నారని పెన్షన్లు సమయానికి ఇస్తున్నారని, తల్లికి వందనం ఎంతమంది ఉంటే అంత మందికి ఇచ్చారని స్థానికులు ఎంపీ ఎమ్మెల్యేలకు తెలిపారు కొన్నిచోట్ల వీధి డ్రైనేజీలు నీటిపారుదల ఇబ్బందులు ఎంపీ ఎమ్మెల్యేల దృష్టికి స్థానికులు తీసుకురాగా ఎమ్మెల్యే సత్య ప్రభ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, నియోజవర్గ పరిశీలగలు మెట్ల రమణబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట నవీన్ మరియు టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గిరిజన గ్రామం పెద్దమల్లాపురం గ్రామంలో

## సాగాని వారి ఒణీ ఫంక్షన్ వేడుకలో మురళిరాజు



**జూలై 3 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం మండలం పెద్దమల్లాపురం గ్రామానికి చెందిన సాగాని లక్ష్మణ్ రావు సత్యవతి కుమార్తె ఒణీ ఫంక్షన్ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదిస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో పెద్దమల్లాపురం సర్పంచ్ గుండు బెంచుబాబు నాగలక్ష్మి బావురువక సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ పసగొడుగుల నాగేశ్వరరావు వార్డ్ నెంబర్లు తుంపాటి అజ్జమ్మ మసారు కృష్ణ ,జలుమూరు శ్రీను తుంపాటి దేవుడు రాజు జడ%శీ% గణేష్ కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చామలపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు



మహేందర్ హెచ్చరిక...



**అడ్డగూడూర్ జూలై 3 (అఖండ భూమి న్యూస్):** భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి పై జరుగుతున్న అసత్యపు ఆరోపణలను వెంటనే మానుకోవాలని, లేకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదని మాజీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెడే మహేందర్ హెచ్చరించారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజమైన ప్రజా నాయకుడు చామల అని కొనియాడారు. ప్రజల మధ్యనే ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తూ, పార్లమెంటు సమావేశాలలో 100% హాజరుతో నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన కృషి చేస్తున్న అనేక అంశాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఎంఎంటీఎస్, ఔటర్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) వంటి ప్రాజెక్టులపై ఆయన తీసుకున్న చొరవ, ప్రజా నిర్ధారిత పనితీరుకు నిదర్శనం కొనియాడారు. అలాంటి ప్రజా నాయకుడి పై తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజస్మని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ఎంపీపై తప్పుడు ఆరోపణ చేసిన వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి సోమిరెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షులు కడారి రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు నాగులపల్లి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు వెంకన్న, నాయకులు మట్టిపల్లి గంగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలేం సురేష్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు పూలపల్లి రాజశేఖర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు బాలేం నరేష్, పయ్యావుల సాయి, జోగు మధు, అలుగుబెల్లి సాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

# "థాయ్ బజార్ కాంట్రాక్టర్ అడ్డగోలుగా వసూల్"

-ఐచర్ వాహనానికి 350 వసూలు చేస్తున్నాడు..

-ఆర్మూర్ మున్సిపాలిటీ.. ఆర్మూర్ మండలం పేరుతో అక్రమంగా రబ్బర్ స్టాంప్..

-కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఐచర్ వాహన యజమానులు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 3 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ థాయ్ బజార్ ను టెండర్ లో దక్కించుకున్న కాంట్రాక్టర్ మున్సిపల్ కమిషనర్ సూచించిన ధరల పట్టిక ప్రకారం కాకుండా అదనంగా వసూలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అదనంగా డబ్బులు ఇవ్వకపోతే వాహనం యొక్క తాళాలను లాగేసుకుంటున్నాడని థాయ్ బజార్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ 30 మంది ఐచర్ యజమానులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా థాయ్ బజార్ కాంట్రాక్టర్ ఐచర్ వాహనానికి 300 కు బదులుగా 350 రూపాయలు వసూలు చేస్తున్నాడని వారు ఆరోపించారు. అదేంటని ప్రశ్నిస్తే 35 లక్షలకు కాంట్రాక్ట్ తీసుకున్నానని చెప్పి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నాడని, భారీ వాహనాలకు డబ్బులు తీసుకోవద్దని నిబంధన ఉన్న కాంట్రాక్టర్ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడన్నారు. ఆర్మూర్ మున్సిపల్, ఆర్మూర్ మండలం మని అక్రమంగా రబ్బర్ స్టాంప్ ను వేసి మరి ఇస్తున్నాడని ఆరోపించారు. థాయ్ బజార్ కాంట్రాక్టర్ రెట్టింపు వసూళ్లను మున్సిపల్ కమిషనర్ కట్టడి చేయాలన్నారు.

**జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు..**

మున్సిపల్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశానికి వచ్చిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి ఐచర్ వాహన యజమానులు థాయ్ బజార్ కాంట్రాక్టర్ పై ఫిర్యాదు చేశారు. కమిషనర్ రాజును పిలిచి థాయ్ బజార్ కాంట్రాక్టర్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కమిషనర్ ను ఆదేశించారు.








# కుటమి ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు నరేంద్ర పట్నంలో ఇంటింట ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 3 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు విజయం రాష్ట్ర ప్రజలకు అంకితమని, వారి సంక్షేమమే ధ్యేయంగా భవిష్యత్తు పాలన ఉంటుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 2వ తేదీ నుంచి ప్రారంభమైన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట మండలం నరేంద్ర పట్నం గ్రామంలో కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించారు. అలాగే ప్రజాభిప్రాయాలు సేకరించి మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ సందర్భంగాసతీష్, నవీన్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని, కరపత్రాలు పంచుతూ వివరించారు. 2014 - 2019 లో అభివృద్ధి, సంక్షేమం రెండూ చేసినా, ప్రజలకు సరిగా చెప్పలేకపోయిన కారణంగా 2019లో పార్టీకి నష్టం కలిగిందని గుర్తుచేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని, చేసిన ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసు కెళ్తున్నామన్నారు. వైసీపీ హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలు తిరిగి విశ్వాసంతో నవ్యాంధ్రలో రూ. 9.34 లక్షల కోట్లతో పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. వీటి ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం కూటమి ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద స్థాయిలో 65 లక్షల మందికి పింఛన్లు అందిస్తుండగా, ఇందుకు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చవుతున్నట్లు చెప్పారు. సూపర్ 6 హామీలలో భాగంగా తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల విద్యార్థులకు నగదు జమ చేశామని, దీపం -2 కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసాకు రూ.250 కోట్లు, 204 అన్నా క్యాంటీన్లు ద్వారా రూ.5 కే నాణ్యమైన భోజనం,అర్చకులకు, నాయీ బ్రాహ్మణులకు, పాస్టర్లకు, ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు సతీష్ , నవీన్ వెల్లడించారు. అలాగే పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు, 77 ప్రాజెక్టుల పథకాల పునరుద్ధరణ వంటి అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతిపక్ష హోదా లేని పార్టీలు కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ, కుల, మతాల పేరిట రెచ్చగొడుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారి దీవెనలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తోట నవీన్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, బస్వా చినబాబు, పాండ్రంగి రాంబాబు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో దేశంలో ఏపీనే టాప్ : ప్రత్తిపాటి



టీడీపీ శ్రేణులు, పార్టీ... ప్రభుత్వం తమకు మేలుచేయడం లేదనే అపోహ వీడాలి....



**చిలకలూరిపేట జూలై 3 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలోని వాగుల్ని ఆధునికీకరించి, వ్యవసాయానికి కీలకమైన లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థల్ని బాగుచేయాలని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రికి విన్నవించానని, ప్రభుత్వం సకాలంలో స్పందించి వాగుల్లోని కంపచెట్లు, పూడికతీతకు రూ.2.50కోట్లు కేటాయించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

**సుపరిపాలనలో తొలి అడుగు :** ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి గురువారం చిలకలూరిపేట మండలం పసుమర్రులో పర్యటించారు. స్థానిక పశువైద్యశాలలో నట్టల నివారణ మందు.. పశుగ్రాస విత్తనాల పంపిణీ ప్రారంభించిన అనంతరం, స్వయంగా ఎక్స్కవేటర్ నడిపి ఓగేరు వాగు ఆధునికీకరణ పనుల్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని.. గత పాలకులుచేసిన విధ్వంసాన్ని మర్చిపోతే ఎలాగన్న ప్రత్తిపాటి... ప్రజలు నేడు ప్రశాంతంగా తమ పనితాము చేసుకుంటూ కుటుంబాలతో సంతోషంగా జీవిస్తూ, హాయిగా ఉండటానికి కారణం కూటమిప్రభుత్వం చంద్రబాబు నాయకత్వమేనన్నారు.

**ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో ఏపీనే టాప్..**

చెప్పిందిచెప్పినట్టుగా తల్లికి వందనం అమలుచేసిన ఘనత కూటమిప్రభుత్వానిదేనని, గతపాలకుల్లా తల్లుల్ని, విద్యార్థుల్ని, ముఖ్యంగా ప్రజల్ని మోసగించలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సూపర్-6 హామీల అమల్లో ముఖ్యమైన తల్లికి వందనం అమలైందని, ఈ నెలలోనే అన్నదాతా సుఖీభవ.. వచ్చేనెలలో ఉచిత బస్సుప్రయాణం అమలు కానున్నాయన్నారు. నిరుద్యోగ భృతికూడా త్వరలోనే అమలుచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అన్నాక్యాంటీన్లు.. రోడ్లు.. డ్రైనేజ్ లు... సామాజిక భవనాలు.. ఇళ్ల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధిపనులు కూటమిప్రభుత్వం చేసిందన్నారు. ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో ఆంధ్రప్రదేశ్ టాప్ లో ఉంటుందని, దరిదాపుల్లో మరే రాష్ట్రం ఉండదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. మూడుపార్టీలు కలిసుండబట్టే రాష్ట్రానికి, తమకు మేలు జరుగుతుందుని ప్రజలు గ్రహించాలన్నారు. 15 ఏళ్లు కూటమిప్రభుత్వం అధికారంలో ఉంటే, చివరన ఉన్నవారికి కూడా కచ్చితంగా న్యాయం జరుగుతుందని, పార్టీ అధికారంలో ఉండటం..ప్రజలకు సేవచేయడమే గొప్పబలమనే నిజాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించాలని ప్రత్తిపాటి సూచించారు.



**ప్రజలకు మంచి జరగాలంటే చంద్రబాబు నాయకత్వమే ఉండాలి**

చంద్రబాబు నాయకత్వంలో జరిగే అభివృద్ధిని చూసి తట్టుకోలేకనే వైసీపీ దుష్ప్రచారంచే స్తోందన్న ప్రత్తిపాటి, సొంత కార్యకకర్తను కారుకింద తొక్కించినవారు ప్రజలకు మేలుచేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రజలకు మంచి జరగాలంటే చంద్రబాబు నాయకత్వమే ఉండాలని, ఆయన లేకుంటే మరలా నిద్రలేని రాత్రుళు గడపాల్సి వస్తుందనే ప్రత్తిపాటి స్పష్టంచేశారు. జగన్ మరోసారి గెలిచి ఉంటే ప్రజల ఆస్తులు..భూములు అన్నీ స్వాహా అయ్యేవని, చంద్రబాబు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేయబట్టే మీ భూములు మీరుసాగుచేసుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. గతంలో అవినీతి మంత్రి గణపవరం, మానుకొండవారిపాలెం, పసుమర్రు గ్రామాల్ని మున్సిపాలిటీలో విలీనంచేసి, అభివృద్ధి లేకుండా చేసిందన్నారు. పసుమర్రు గురించి తెలియని వారికి, గ్రామస్తుల జీవనవిధానం తెలియని వారికి గతంలో ఓట్లు వేయబట్టే నియోజకవర్గప్రజలు నష్టపోయారని ప్రత్తిపాటి తెలిపారు. మిర్చి, బర్లీ పొగాకు కొనుగోళ్ల సహా, నియోజకవర్గంలోని పలు సమస్యలపై అసెంబ్లీలో ముందు మాట్లాడింది తానేనన్న ప్రత్తిపాటి, పలు గ్రామాల సమస్యల్ని పరిష్కరించడానికి తనవంతు కృషిచేస్తున్నానని స్పష్టంచేశారు.

**గ్రామస్తులు ఐక్యంగా లేకపోతే.. గ్రామమూ నష్టపోతుంది...**

1999-2004 మద్య పసుమర్రు రైతాంగం కోసం రూ.10కోట్లతో లిఫ్ట్ ఏర్పాటుచేయడం జరిగిందని, ఆనాడు పెట్టిన ఖర్చు.. ఇప్పుడు రూ.100కోట్లకు సమామని ప్రత్తిపాటి చెప్పారు. గ్రామానికి మేలుచేయడానికి ఎంతోకష్టపడి లిఫ్ట్ ఏర్పాటుచేస్తే, దాన్ని దుర్వినియోగం చేయడం బాధ కలిగించిందన్నారు. గ్రామస్తులు ఐక్యంగా లేకపోతే ... గ్రామంతో పాటు వారూ బాగుపడరనే వాస్తవాన్ని ఇప్పటికైనా అందరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వం.. పార్టీ తమకు ఏమీ చేయడంలేదని అనుకోవడం సరైనపద్ధతి కాదన్న ప్రత్తిపాటి... ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా, ధైర్యంగా బతికేలా వారిపనులు వారుచేసుకునేలా చేయడాన్ని మించిన సాయం ఉండదనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. గతంలో ఐదేళ్లు టీడీపీ అధికారంలో లేకపోతే ఎంత నష్టం జరిగిందో, అందరం ఎన్ని ఇబ్బందులు పడ్డామో ఇప్పటికైనా గ్రహించకపోతే ఎలాగని ప్రత్తిపాటి ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉండబట్టే..మీరు, నేను అందరం ప్రశాంతంగా ఉన్నామని, అర్హతకలిగిన ప్రతి మహిళకు తల్లికి వందనం.. ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ అమలయ్యాయన్నారు. గత పాలకులు పసుమర్రును దోచేసినంతగా నియోజకవర్గంలో మరే గ్రామాన్ని దోచుకోలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.. దోచుకోవడం తప్ప.. మరేమీ తెలియని వారిని గెలిపించారని, అటువంటి తప్పులకు చోటులేకుండా అందరం ఏకతాటిపై నిలిచి రాష్ట్రప్రగతిలో భాగస్వాములవుదామని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు, అబ్బర్వార్ ఉష రాణి, రాష్ట్ర పార్టీ నాయకులు షేక్ కరీముల్లా. మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, గంగా శ్రీను, గ్రామ నాయకులు జాలాది సుబ్బారావు, గ్రామ ప్రెసిడెంట్ కొడవలి శ్రీను, కిషోర్, షేక్ జానీ, చైతన్య, చౌదరి, రాయుడు, రఫీ, మస్తాన్ వలి, నాగుర్, మహమ్మద్ రఫీ గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 04-07-2025

# మోక్షానికి నోచుకోలేని రోడ్డు

గునుపూడి కాలనీలో



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 3 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం గునుపూడి గ్రామంలో ఎప్పటినుండో రోడ్డు లేక అస్తవ్యస్తంగా ఉన్న తరుణంలో గ్రామంలో సేవా భావం కలిగిన వ్యక్తులు తమ సొంత నిధులతో గ్రావెల్ మట్టి తోలి వదులు చేయాలని తరుణంలో అకాల వర్షాలు వల్ల చిందరమందరంగా తయారైంది దీనితోపాటు కొంతమంది జెసిబి లు ట్రాక్టర్లు నడిపి అస్తవ్యస్తంగా తయారు చేశారు దాని వలన దారి మార్గము ని నడవడానికి ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా తయారయింది దీనిపై భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు వేమల సూర్యనారాయణమూర్తి స్పందనలో కలెక్టర్కు గునుపూడి గ్రామంలో గల బీసీ కాలనీలో ఎప్పటినుండో నోచుకోలేని రోడ్డుకి సిమెంట్ రోడ్డు మంజూరు చేయాలని వింత పత్రం ఇవ్వడం జరిగింది అయినను నేటికీ ఆ రోడ్డుకి మోక్షం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు నేటికైనా పాలకులు అధికారులు దృష్టిసాదించి బీసీ కాలనీలో 200 మీటర్లు సిమెంట్ రోడ్డు మంజూరు చేసి రోడ్డు వేస్తారని కాలనీ ప్రజలు ఎదురుచూస్తున్నారు

# రక్షిత మంచినీటి పథకం ట్యాంకులను క్లోరినేషన్ చేయాలి

ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దేవి



**వేపాడ జూలై 3 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో గల గ్రామీణ నీటి సరఫరా రక్షిత మంచినీటి పథకం ట్యాంకులను క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయాలని పంచాయితీ కార్యదర్శులకు గ్రామీణ నీటి సరఫరా విభాగం అసిస్టెంట్ ఇంజనీరు దేవి అన్నారు. గురువారం మండలంలోని జాకేరు సచివాలయం పరిధిలో గల జాకేరు కరకవలస గుడివాడ గ్రామాలను ఆమె సందర్శించి గ్రామాల్లో ప్రజలకు త్రాగునీరు సరఫరా చేస్తున్న రక్షిత మంచినీటి పథకం ట్యాంకులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ వర్షాలు తరచూ పడుతున్న సందర్భంగా రక్షిత మంచినీటి పథకం ట్యాంకులలో క్లోరినేషన్ చేయించాలన్నారు. అలాగే కుళాయిల ద్వారా సరఫరా చేసే నీరు మరిగించి తాగేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ట్యాంక్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడు, కరకవలస గ్రామ పెద్దలు దుల్ల అప్పన్న దొర, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ పర్సన్ జి రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం పక్కా గృహాల నిర్మాణాలలో పురోగతి లేకపోతే చర్యలు తప్పవు

కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బిడుగు కృష్ణ జూలై 3 (అఖండ భూమి న్యూస్):** పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పక్కా గృహ నిర్మాణాల లక్ష్యాలపై గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గురువారం ఆయన కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణాలలో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణాలలో పురోగతి కనిపించాలని, ప్రస్తుతం లెంటిల్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు, స్లాబ్ వేసినవి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 8,299 పక్క గృహాల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. అందులో ఇప్పటివరకు 3,687 గృహాలు పూర్తిచేసిన విషయాలను అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగిలిన వాటిని ఎందుకు పూర్తి చేయలేదని మండల స్థాయి అధికారులను నిలదీశారు. మండలాల వారి నిర్దేశిత లక్ష్యాల పురోగతిపై ఆయన సమీక్షించారు. అధికారులు లక్ష్యాలను పూర్తి చేయకపోవుటకు గల కారణాలపై ఆరా తీశారు. అధికారులకు చార్జి మెమోలు ఇచ్చినప్పటికీ వారి పనితీరు లో ఎటువంటి మార్పు లేదని ఆయన అసహనం వ్యక్తపరిచారు. గృహ నిర్మాణ శాఖలకు సంబంధించి రాష్ట్రస్థాయిలో 17వ స్థానంలో ఉన్న జిల్లాను 23వ స్థానానికి దిగజార్చారని ఆయన మండిపడ్డారు. నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గృహ నిర్మాణ శాఖ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మండల ఈఇ లు, డి ఈ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నర్రవాడ శ్రీ వెంగమాంబ సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**దుత్తలూరు జూలై 3 (అఖండ భూమి న్యూస్):** దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న నర్రవాడ శ్రీ వెంగమాంబ పేరంటాలు సేవలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తరించారు. శ్రీ వెంగమాంబ బ్రహ్మోత్సవాలు ముగిసి 16 రోజుల పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఏర్పాట్లపై అధికారులు కమిటీ సభ్యులతో మాట్లాడారు. వరికుంటపాడు మండలం కాకుల వారి పల్లె నివాసి మధువన్ గ్రూప్ హోటల్స్ అధినేత నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు తమ చేతుల మీదుగా భోజనాన్ని వడ్డించారు. క్యూ లైన్ లో ఉన్న భక్తులకు కరచాలం చేస్తూ అభివాదం చేశారు. చిన్నారుల కోలాట నృత్యాన్ని కనులారా తిలకించారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెంట మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, దుత్తలూరు మండల నాయకులు, ఆలయ చైర్మన్లు, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు ఉన్నారు.

# ఏపీలో నేటి నుంచి సదరం స్లాట్ బుకింగ్స్



**పులాల చెరువు జూలై 3 (అఖండ భూమి న్యూస్):** ఏపీ రాష్ట్రంలోని దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు అందజేయడానికి ప్రభుత్వం దరఖాస్తు ప్రక్రియను నేటి నుంచి ప్రారంభించనుంది. ఇవాల్టి నుంచి సెప్టెంబర్ 30వరకూ అప్లై చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు సదరం హెల్త్ నోడల్ అధికారి గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్కు లేఖ రాశారు. మీ సేవ లేదా గ్రామ సచివాలయాల్లో సదరం క్యాంపు స్లాట్లు బుక్ చేసుకోవచ్చు..

# పిఆర్సి కమిటీ నియమించి,ఐ.ఆర్,డి. ఏ ప్రకటించాలి



**బోగోలు, జూలై 3 (అఖండ భూమి న్యూస్):** గురువారం బోగోలు మండలంలో పాత బిట్రగుంట,నాగులవరం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలో బి టి ఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీని నియమించి వెంటనే ఐ.ఆర్,డి.ఏ లను ప్రకటించాలి అని డిమాండ్ చేశారు.నూతన పాఠశాల విధానంలో భాగంగా 1 నుండి 10 వ తరగతి వరకు ఉన్న పాఠశాలలో ఉన్నత పాఠశాలల నుండి ప్రైమరీ పాఠశాలలను వేరు చేయాలని మరియు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లోని ఉపాధ్యాయుల కొరతకు పరిష్కార చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ కృష్ణ మాట్లాడుతూ ఇటీవల విద్యాశాఖలో జరిగిన సాధారణ బదిలీలలో బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవర్ రాని కారణంగా రిలీవ్ చేయకుండా ఉన్న ఉపాధ్యాయులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వెంటనే వారిని రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అసోసియేట్ అధ్యక్షులు జె సత్యనారాయణ బహుజన టీచర్స్ అసోసియేషన్ ను పెద్ద ఎత్తున ఆదరిస్తున్న మండల మండల ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏ.వి పవన్ కుమార్, మండల ట్రెజరర్ ఏ సురేష్ బాబు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ కిషోర్, అదనపు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నిత్యపూజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్లాస్టింగ్ గిడ్డంగి అనుమతులు రద్దు చేయాలి



అర్జీ రశీదు

PGRS - Monday SP Office Vizianagaram

6/9/25

| | | | |
|---|---|---|---|
| Grievance No | VZM202506306808 | అర్జీ నమోదు తేది | 30-06-2025 |
| అర్జీ విభాగము | Police-->Crime->Criminal Defamation | | |
| పేరు | RAVADA VENKATARAO | ఫోను | 9908254695 |
| జిల్లా | Vizianagaram | మండలము | Vepada |
| సచివాలయము | VEELUPARTI-(R), 10290084 | ప్రస్తుత నివాసం | 6-14, 6-14, VEELUPARTI-(R), 10290084, Vepada, Vizianagaram |
| పరిష్కరించు అధికారి | Sho, Vallampudi | | |
| గడువు | 15 Day(s) | పరిష్కరించు గడువు తేది | 15-07-2025 |
| ఎన్రోల్మెంట్ ఆపరేటర్ | Superintendent Of Police (Sp), Vizianagaram District | | |

గమనిక! మీ యొక్క ఫిర్యాదు స్థితి కొరకు 1100 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన చేసి Grievance No చెప్పగలరు.




ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామస్తులు ఫిర్యాదు

**వేపాడ జూలై 3 (అఖండ భూమి న్యూస్):** రాతి క్వారీల బ్లాస్టింగ్ పేలుడు పదార్థాల నిల్వ గిడ్డంగికి ఇచ్చిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని, అనుమతులు రద్దు చేసే విషయంలో జిల్లా అధికారులు మండల అధికారులు తాత్సారం చేస్తే సహించబోమని మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు చామలాదేవి అగ్రహారం గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మరో మారు ఫిర్యాదు చేశారు.చామలాదేవి అగ్రహారం రెవెన్యూ సర్వేనెంబర్ 4లో చామలాదేవి అగ్రహారం గ్రామానికి ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ పేలుడు పదార్థాల గిడ్డంగిని ఎలా నిర్మిస్తారని అందుకు అధికారులు అనుమతులు ఎలా ఇస్తారని ప్రజల ప్రాణాలంటే అధికారులు లెక్క లేదాని చామలాదేవి అగ్రహారం,వావిలపాడు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే నాలుగు పర్యాయాలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గిడ్డంగి అనుమతులు ఇవ్వదు వద్దని అనుమతులు ఇస్తే రద్దు చేయాలని గ్రామస్తులు వేడుకున్నప్పటికీ జిల్లా కలెక్టర్ నేరేడు పదార్థాల గిడ్డంగికి అనుమతులు మంజూరు చేసి ఉన్నారని గిడ్డంగి యజమాని ఏడువాక ఉమామహేశ్వరరావు చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పేలుడు పదార్థాల నిల్వ చేసేందుకు జనావాసాలు గ్రామాలు వ్యవసాయ పొలాలు పశువుల కల్లాలు దరిదాపులో ఉండని ప్రదేశాన్ని ఎంపిక చేసి అనుమతులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ గ్రామానికి సమీపంలో అర కిలోమీటర్ దూరంలో పశువుల కల్లాలకు వ్యవసాయ భూములకు గ్రామానికి అనుకొని అలాగే రాతి క్రసర్లకు వెళ్లే విద్యుత్తులైన్ ( హెచ్టి లైన్) సమీపంలో ఉన్నప్పటికీ వీటన్నింటినీ లెక్క చేయకుండా గిడ్డంగి యజమానితో కుమ్మక్కై అధికారులు అనుమతులు మంజూరు చేయడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఒక వ్యక్తి స్వార్థం కోసం ఇలాంటి పేలుడు పదార్థాల వ్యాపారానికి అనుమతులు ఇవ్వడం చూస్తే గ్రామస్తులను సర్వ నాశనం చేయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సక్రమమైన దర్యాప్తు చేపట్టి గ్రామానికి సమీపంలో ఉన్న పేలుడు పదార్థాలు గిడ్డంగి అనుమతులు రద్దు చేయాలని కోరుతున్నారు.

# ఆషాడ మాసం... అష్ట దేవతల దర్శనం

రావులపాలెం ఆర్టీసీ వినోత్న ప్రయోగం

నేడు ఏడు బస్సుల్లో పయనం



**ఆలమూరు,జూలై 3(అఖండ భూమి న్యూస్):** దైవ కార్యక్రమాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం ఆర్టీసీ డిపో ఎప్పుడూ ముందుంటుంది. చివరికి ఆషాడ మాసంలో కూడా భక్తులకు ప్రత్యేక దర్శన యాత్రను ఏర్పాటు చేసింది. ఒకేరోజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అష్ట దేవతలను దర్శనం చేసుకునే భాగ్యం ఈ డిపో అధికారులు కల్పించారు. ఆషాడ మాసం అంటే అమ్మవార్లకు ప్రసిద్ధి. అమ్మ వార్ల ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతుంటాయి. అందుకనే ఈ ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టారు. భక్తుల నుంచి విశేష ఆదరణ వచ్చింది. ఈ రోజు శుక్రవారం నుంచి ఈ యాత్రలు ప్రారంభమవుతున్నాయి. మొదటి శుక్రవారం ఏకంగా ఏడు బస్సులు బయలుదేరుతున్నాయి. ఇందుకు సంబంధించి టికెట్ బుకింగ్ పూర్తయ్యాయి.

**యాత్ర ఇలా ప్రారంభం అవుతుంది..**

రావులపాలెం డిపో నుంచి బయలుదేరే బస్సులు తొలుత ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి దర్శనానికి తీసుకెళ్తారు. ఆ తర్వాత పెనుగుదురు నుంచి అమలాపురం వెళ్లే రోడ్డులో గల మట్లపాలెం మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి అక్కడ నుండి కాకినాడ వారాహి అమ్మవారి ఆలయానికి తీసుకెళతారు.ఇటీవల కాలంలో వారాహి అమ్మవారు విశేష భక్తుల ఆదరణ చూరగొన్నారు.అనంతరం పిఠాపురం పురుహూతిక అమ్మవారి దర్శనం ఉంటుంది.అక్కడ నుండి గొల్లప్రోలు సమీపంలో తాటిపర్తి అపర్ణాదేవి అమ్మవారు, పెద్దాపురం మరిడమ్మ అమ్మవారు దర్శనాలు ఉంటాయి. అయితే ఈ శుక్రవారం మరిడమ్మ ఆలయం మూసి ఉండటం వల్ల దివిలి తొలి తిరుపతి ఆలయానికి తీసుకెళ్లతారు.మిగిలిన యాత్రలన్నిటిలో పెద్దాపురం మరిడమ్మ దర్శనం యధావిధిగా ఉంటుంది. ఆ తరువాత కాండ్రకోట నూకాలమ్మ దర్శనం చేసుకుని చివరగా కడియం మండలం కడియపులంక ముసలమ్మ తల్లి ఆలయ దర్శనం కల్పిస్తారు.

**భక్తుల నుంచి ఊహించని స్పందన వచ్చింది**

తొలిసారిగా ఏర్పాటు చేసిన ఆషాడం అష్టదేవీల దర్శన యాత్రకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చిందని రావులపాలెం డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎం.అచ్యుతాంబ తెలిపారు. ప్రతి శుక్రవారం యాత్ర ఉండేలా ఏర్పాటు చేశామన్నారు. అయితే మంగళవారం కూడా ఏర్పాటు చేయాలని భక్తుల నుంచి ఫోన్లు వస్తున్నాయని, టికెట్ల బుకింగ్ ను బట్టి మంగళవారం కూడా యాత్ర ఉండేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఏడు బస్సులు రావులపాలెం డిపో నుంచి ఈ శుక్రవారం బయలు దేరుతున్నాయన్నారు. అందులో ఆరు పల్లె వెలుగు బస్సులు కాగా ఒకటి సూపర్ లగ్జరీ బస్సు అని తెలిపారు. పల్లె వెలుగు బస్సు కు ఒక్కొక్కరికి రూ.450 కాగా సూపర్ లగ్జరీ బస్సుకు రూ.625 టికెట్ ధర గా నిర్ణయించినట్లు వివరించారు. శుక్రవారం రావులపాలెం బస్టాండ్ నుంచి మూడు బస్సులు బయలుదేరతాయన్నారు. మిగిలిన నాలుగు బస్సులు కడియపులంక,ఊబలంక, వెదిరేశ్వరం, గోపాలపురం గ్రామాల నుంచి బయలుదేరుతాయని అచ్యుతాంబ తెలిపారు.

# ఆదోని పట్టణంలోని 1 వార్డులో రెండవ రోజు సుపరిపాలన తొలి అడుగు





విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నాం

మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

అభివృద్ధే లక్ష్యంగా కూటమి పార్టీల ముందడుగు

**జూలై 3 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా మూడు కూటమి పార్టీలు ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళు_న్నామని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తెలిపారు. ఇప్పటికే రాబోవు నాలుగేళ్ళలో అభివృద్ధి ఏ విధంగా చేయాలనే దానిపై పక్కా ప్రణాళిక ఉందన్నారు. ప్రజలు కూటమి పార్టీపై పెట్టుకున్న ఆకాంక్షలను మనం కాపాడుకోవాలని కూటమి నాయకులకు సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటం మన బాధ్యత అని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, భవిష్యత్తులో ఏం చేస్తామో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని అన్నారు. సంక్షేమం అంటే ఏంటో చూపించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని పరిపాలన చేస్తున్నామని, ఐటీ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టబోతున్నామని వెల్లడించారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పడం కూడా చాలా ముఖ్యమని, రాష్ట్ర విభజన వేళ అనేక సమస్యలు వచ్చినా నిలదొక్కుకుంటు, 2014-19 సంవత్సర సమయంలో మంచి పరిపాలన అందించామని తెలిపారు. ఏపీ సీఎం కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం 2024 ఎన్నికల్లో ప్రజలు సరైన సమయంలో... సరైన నిర్ణయం తీసుకుని కూటమి ప్రభుత్వానికి అధికారం వచ్చేలా చేసారని అన్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న రాష్ట్రాన్ని సరైన మార్గంలో నడిపిస్తూ, పునర్నిర్మాణమే లక్ష్యంగా అడుగులు ప్రస్తుతం సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదని, ఇంకా చాలా సమస్యలు పరిష్కరించాలని గత వైకాపా ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏ మీ చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పార్వతి ,కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, గుడిసె కృష్ణమ్మ, రామస్వామి యువ నాయకులు భూపాల్, చౌదరి మారుతి నాయుడు, శ్రీకాంత్ రెడ్డి ,వాల్మీకి వెంకటేష్ ,వాల్మీకి బాబుల్ నాయుడు,శ్రీరాములు, గోపాల్ రెడ్డి,ఫక్రుద్దీన్ అయ్యన్న,మారుతి రావు,మరియు తెలుగుదేశం పార్టీ బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు మరియు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి





జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బిడుగు కృష్ణ జూలై 3 (అఖండ భూమి న్యూస్):** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం సి జి ఓ చిన్నారావు అమరావతి నుంచి గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పిజిఆర్ఎస్ పై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. జిల్లాలో 3,046 మంది అర్జీదారుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టామన్నారు. ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ గాకుండా దివ్యాంగులు, ఎస్టీలకు న్యాయం చేయాలనే దృక్పథంతో ప్రతి నెల నాలుగో శుక్రవారం ప్రత్యేక పి జి ఆర్ ఎస్ నిర్వహిస్తున్నామన్నారు. అర్జీదారులు ఇబ్బందులు పడకుండా ప్రతివారం ఉచితంగా వారికి కడుపునిండా భోజనం పెడుతున్నామన్నారు. ప్రతిరోజు అర్జీలు స్వీకరించడానికి కలెక్టరేట్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని, అర్జీల పరిష్కారంపై పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పి జి ఆర్ ఎస్ సమర్థంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, క్షేత్రస్థాయిలోని అధికారులు లోపాలు సవరించుకోవాలని ఆదేశించారు. అధికారులు మీ పద్ధతి మార్చుకొని పనిచేయాలన్నారు. అధికారులు చురుగ్గా పనిచేస్తే గ్రామాలు, మండలాల్లో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. మీ చేతకానితనం, పనితీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు రానివద్దన్నారు. మండల, క్షేత్ర స్థాయి అధికారుల పని తీరు సరిగాలేదని సీఎంఓ సి జి ఓ చిన్నారావు అన్నారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడండి, సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడాలని ఆయన ఆదేశించారు. మార్టూరు మండలంలో 431 అర్జీలు రాగా, 86 మంది నుంచి అభిప్రాయ సేకరణ చేశామన్నారు. ఆ మండలంలో 56% సరిగా స్పందించడం లేదని అధికారులపై ఫిర్యాదు చేశారని తెలిపారు. ముఖ్యంగా రెవిన్యూలో సర్వేయర్ల పనితీరు సరిగా లేదని, వారంతా పద్ధతి మార్చుకోవాలని ఆయన సూచించారు ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పిజిఆర్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

